Regd. No. H. NL. 18.

12 పేజీలు 75 పైసలు

9-12-1983 శుక్రవారం

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పాతపోస్టాఫీస్‌రోడ్-శ్రీరామహాల్ ప్రక్కన
నెల్లూరు - 524 001
ఫోన్: Off 3732-5717
మావద్ద రాడ్స్, షీట్స్, ఆంగ్లేరులు, రౌండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా
రవసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 64 — సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 49

హై-ఫ్యాషన్ సూటింగ్స్,
షర్టింగ్స్ మారేజి స్పెషల్
డిజైన్సు
VIMAL
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1.

తెలుగుగంగతో ప్రాంతీయ విభేదాలు!

మద్రాసుకు కృష్ణాజలాల సరఫరాతో పాటు రాయలసీమ ప్రాంతాలలో 2 లక్షల 25వేల హెక్టార్లభూమికి సాగునీటి వసతి కల్పించడానికి ఉద్దేశించిన 'తెలుగుగంగ పథకం' రగడాలకు వివాదాస్పదంగా మారుతున్నది. తెలుగుగంగపథకం పేరు కొత్తదైనా పథకం పాతదే. గత ప్రభుత్వం తలపెట్టిన ఈ పథకానికి మార్పులు చేర్పులు చేసి బ్రహ్మాండమైన పథకమని, దీనిద్వారా రాయలసీమను సస్యశ్యామలంగా మార్చబోతున్నామని చెప్పుకొని ప్రస్తుత ప్రభుత్వం పని ప్రారంభించింది. కాని ఈ పథకం రూపొందించిన తీరు, అమలుచేస్తున్న వైనం రాష్ట్రంలోని మూడు ప్రాంతాలవారికి ఆందోళన కలిగిస్తున్నది. ప్రత్యేకించి కృష్ణాజలాలపై తరతరాల నుండి ఆశలు పెంచుకొంటున్న రాయలసీమ ప్రజలకు తెలుగుగంగపథకం అమలుచేస్తున్న వైనం అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నది.

మొదట తెలంగాణానాయకులు ఈ పథకంవల్ల తమ అభ్యంతరాన్ని ప్రకటించారు. తెలంగాణాలో లక్ష20వేల హెక్టార్లను సాగులోనికి తెచ్చే శ్రీశైలం ఎడమ కాల్వ నిర్మాణాన్ని చేపట్టకముందే రాయలసీమకు కృష్ణాజలాలను తరలించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వారు విమర్శించారు. ఆ తర్వాత కేంద్రఇరిగేషన్‌శాఖ మాజీమంత్రిగా పనిచేసిన డాక్టర్ కె.ఎల్. రావు గారు కృష్ణానదిలో మిగులునీరు లభించే అవకాశం లేకున్నా తెలుగుగంగపథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తున్నదని అభిప్రాయ

— కొంత 12 వ పేజీలో

హైదరాబాదులేఖ

అల్లుడి మంత్రిత్వానికి వీలుగా

స్టూడియో నిర్ణయం ఉపసంహరించుకున్నారా?

ఇటీవల ఉపఎన్నికల పరిణామం అనంతరం తగ్గిపోతున్న పార్టీ ప్రతిష్ఠను పునరుద్ధరించేందుకు ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు తలపెట్టిన ఆత్మపరిశీలన, చైతన్యయాత్ర కార్యక్రమాలలో అసలు చిత్తశుద్ధి ఉందా అనేది రాజకీయవర్గాలలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రజలలో పార్టీ పలుకుబడిని అంచనావేయడానికి మంత్రులు శాసనసభ్యులు మొక్కుబడి పర్యటనలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి ఆదేశంమేరకు మంత్రులు చేస్తున్న పర్యటనలు మామూలు కార్యక్రమాలుగా సాగిపోతున్నాయని అనవలో లోటుపాట్లు తెలుసుకొనే కార్యక్రమం ఆశించినంతగా జరగడంలేదని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి ఇంతటితో ఆగిపోకుండా అత్యంత వివాదాస్పదంగా మారిన రామకృష్ణ స్టూడియో విషయంలోకూడా తనపైఉంచి మార్చుకున్నారు. ఆ స్టూడియోను [illegible] ప్రతిపాదనను విరమించుకొంటున్నామని కుమారులతో ప్రకటింపజేశారు. కాని ఈ చర్యవల్ల ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు పడిన గండి

— కొంత 12 వ పేజీలో

నెల్లూరులోకూడా బుకింగ్ ప్రారంభమైంది

సొగసులు చిందే
స్పోర్టిఫ్
మీ స్వంతంచేసుకోండి!
అందరికంటే ముందు
ఈ రోజే రండి!
ఎంతో సొగసు, ఎంతో ఠీవి
ఎంతో దిట్టమైంది అయిన
స్పోర్టిఫ్

SPORTIF
the superbike




మ్యాటర్ బైక్‌కు నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు అథరైజ్డు డీలర్లు :
యిండూన్
ఆటోమొబైల్స్
12/217 నారాయణరావుపేట, నెల్లూరు

దరఖాస్తులు దొరకుచోటు

1. STATE BANK OF INDIA MAIN BRANCH – NELLORE
2. RAMAKRISHNA ELECTRICALS – TRUNK ROAD – NELLORE
3. MODERN STORES – TRUNK ROAD – NELLORE
4. SRI VENKATESWARA AGENCIES – SANTHAPET – NELLORE
5. PHANI & CO., POLICE OFFICE ROAD – DARGAMITTA ,,
6. DIGITAL TECHNOVISION – Near LEELA MAHAL – NELLORE
7. No. 2 MUNICIPAL BLDS., Opp. POORNA Sudedarpet, NELLORE

990 రూపాయలకే టి వి పొందండి!



Uptron, Crown and Toky Bajaj
31- సెం. మీ బ్లాక్ అండ్ వైట్ టి వి రు. 990/-
51 సెం.మీ కలర్ టి వి రు. 4950/-
(ఎక్సైజు డ్యూటీ, పన్నులు అదనం)

బుకింగ్ 10-12-83 నుండి
ప్రారంభం

ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోండి

షాహి ఎలక్ట్రానిక్స్
ఎస్. ఆసిఫ్ పాషా (ప్రొప్రయిటర్)
టి వి. సేల్సు & సర్వీస్
22/798 ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 5373

శాహజీని అనుకరించాడని చెప్పినంతమాత్రాన

త్యాగయ్యకు లోటేమిటి?

[త్యాగయ్యకు 75 సంవత్సరాల ముందు దాదాపు 500 కీర్తనలు రాసి, మరుగునపడిన శాహజీ అనే తంజావూరు రాజు మీద నవంబరు 25 తేది సంచికలో 'మాలతీచేరి' ముద్రించింది. కావలి జవహర్ భారతి ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వి. సుబ్బారాయుడు ఆ శాహజీపై జరుగుతున్న పరిశోధనను పరిచయం చేసింది. దానిపై కళాప్రపూర్ణ డాక్టర్ మరుపూరు కోదండరామరెడ్డి, సంగీత వ్యాఖ్యాత, 'స్వరాగమాల' రచయిత శ్రీ వి. ఎ. కె. రంగారావు రాసిన లేఖలు డిసెంబరు 2 తేది "మేము మీరు"లో ప్రచురించాము.

ఆ విమర్శలకు సుబ్బారాయుడు గారి సమాధానం ఇది. ఇంతటితో ఈ చర్చ ముగిస్తున్నాము.—సం.]

ప్రసిద్ధుడైన ఒక కవి పద్యరచనను, శైలిని, భావసంపదను సమకాలికులైన, లేక తరువాతి కాలానికి చెందిన మరి కొందరు కవులు అనుకరించడం, ఆయన ప్రభావానికి లొంగిపోవడం ఆంధ్ర సాహిత్య చరిత్రలో సహజం. క్రొత్త విషయాలు కావు. నన్నయ శైలిని, రచనను అనుకరించే కవులు ఈ నాటికీ వున్నారు. అలాగే తిక్కన ననుకరించే అభినవ తిక్కనలూ లేకపోలేదు. శ్రీనాథమహాకవిని అనుకరించిన అల్లసాని వారు అగౌరవం పాలు కాలేదు. అలాగే శాహజీని త్యాగయ్య అనుకరించాడని చెప్పినందువల్ల త్యాగయ్యగారి గొప్పతనానికి ఏలోటూ రాదు. శాహజీకి 75 సంవత్సరాల తరువాతివాడు కాబట్టి త్యాగయ్య శాహజీ కీర్తనలను చదివివుండకపోడు. పైగా తంజావూరుకి మహారాష్ట్ర రాజుల ఆస్థా

డా. జె. వి. సుబ్బారాయుడు

నానికి అవినాభావ సంబంధమున్నది. త్యాగయ్యగారి తాత గిరిరాజకవి శాహజీ ఆస్థానకవి. శాహజీ కీర్తనల సొబగులు త్యాగయ్యను మురిపించి వుండకపోవు. ఆ మార్గంలోనే, చివరకు ఆయన ఉపయోగించిన సమాసాలను కూడా త్యాగయ్య అనుకరించాడంటే, త్యాగయ్యకు శాహజీ అంటే ఎంతటి భక్తి గౌరవాలున్నాయో ఊహించవచ్చు. కాబట్టి ఒక కవిని మరొక కవి అనుకరించడం దోషం మాత్రం కాదు.

కళాప్రపూర్ణ మరుపూరు కోదండరామరెడ్డిగారు శాహజీ కృతులు వెలుగులోనికి రాకపోవడానికి కారణం 'Survival of the fittest' అన్నారు. అన్ని విషయాలకూ. అందులో మా సాహిత్య సంబంధమైన విషయాలకు Survival of the fittest సిద్ధాంతాన్ని జోడించడం సమంజసం కాదు. నన్నెచోడుని కుమారసంభవకావ్యం ఎప్పుడు వెలుగు చూచింది? కొన్ని వందల సంవత్సరాల ఆ మహాకావ్యం వెలుగులోనికి రాకపోవడానికి కారణం Survival of the fittest సిద్ధాంతమేనా? తంజావూరు సరస్వతీ మహల్లోని దస్త్రాల్లో, మిగతా సొరుగుల్లో దాగిన మరుగు మాణిక్యాల్లాంటి కావ్యాలలో కొన్ని ఇటీవలి కాలంలో ప్రచురించబడ్డాయి. దీనికి కారణం పై సిద్ధాంతమేనా? పి. రు. వ. శ్రీనివాసప్పగారి రసవ్యంజి అయిన 'నిరోష్ఠ్య సీతాకల్యాణ చరిత్ర' (18వ శతాబ్ది) ఇంతకాలంగా వెలుగు చూడకపోవడానికి కారణమేమిటి? (ఈ కావ్యాన్ని నేను పరిష్కరించాను. తమిళనాడు ప్రభుత్వం తరపున సరస్వతి మహల్ వారు ప్రచురిస్తున్నారు.) ఉత్తమ కావ్యాలుగా వుండి, సొరుగుల్లో మూలుగుతూ వెలుతురు చూడకపోవడానికి ఇతర కారణాలు వుంటున్నాయి. వాటిచర్చ ప్రస్తుత మనవసరం.

త్యాగయ్య భక్తి, భాషా వేదాంతం కవితాశిల్పం సర్వశ్రేష్ఠంగా వున్నవన్నారు కళాప్రపూర్ణ మరుపూరు కోదండరామరెడ్డిగారు. నిజమే. ఎవరు కాదన్నారు గనుక. శాహజీ కీర్తనలలో కూడా అంతటి సత్ లిమిటీ వుంది. శాహజీ కీర్తనలను తాళపత్ర గ్రంథాల్లోనే చదివి ముగ్ధులైన కొందరు విద్వాంసుల అభిప్రాయాలివి.

"Shahaji's productions stand as finest examples of his literary, musical and spiritual skills."

"The padas of Shahaji reveal his fluency and mastery over the language and his profound scholarship in music, Sahitya and Vedanta."

త్యాగయ్యగారి కీర్తనలు 350 ని ఏరి వివరించి ముగ్ధులైవున్నాను అని కోదండరామరెడ్డిగారు అన్నారు. చాలమంది విమర్శకులిదివరలోను, ఇటీవలి కాలంలోను వ్యాఖ్యానపూర్వకంగా త్యాగరాజ కీర్తనలను వివరించారు. ఈ విశిష్ట కార్యం చేసిన, చేస్తున్న మహానుభావులెందరో. అందరికీ వందనాలు.

దాదాపు 30 ఏండ్ల క్రిందటనే ప్రొఫెసర్ సాంబమూర్తిగారు శాహజీ కృతమైన పల్లకీసేవా ప్రబంధాన్ని వెలువ

—కొరవ 10 పేజీలో

"స్వామియే శరణం అయ్యప్పా"



విక్రమ సింహపురి భక్తులకు

విజ్ఞప్తి

భక్తులారా!

ప్రతి సంవత్సరము జరుగునటుల ఈ సంవత్సరంకూడా

శ్రీ స్వామి అయ్యప్ప ఉత్సవము

10-12-83 తేదిన శనివారం సా. నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణంలో జరుగును. ఊరేగింపు మధ్యాహ్నం 2 గంటలకు నవాబుపేటలోని శివాలయమునుండి బయలుదేరును కావున భక్తులెల్లరు విచ్చేసి స్వామి అయ్యప్ప పూజాకార్యక్రమములను జయప్రదంచేసి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరుచున్నాము.

శ్రీ స్వామి అయ్యప్ప సేవాసమాజము

రి. నెం. 1/80. నెల్లూరు

పదేళ్ల పసి వయస్సులోనే పొట్టకోసం ఎన్నిపాట్లు!

మీకాళ్ళకింద దుమ్ము దులిపి, మీరు కాల్చిపారేసిన సిగరెట్టు ముక్కలు, తిని పడేసిన అరటితొక్కలు శుభ్రంచేసి మీముందు జాలిగా చేయిచాపి నిలబడే ఈ పసివాణ్ణి మీరు గుర్తించకపోరు. గూడూరు స్టేషన్లో రైలెక్కితే మద్రాసు సెంట్రల్ స్టేషన్లో దిగేలోగా ఎక్కడో ఒకచోట మాచెర్ల కొండయ్య రైలెరు, బరువెంటకుండా ఒకరోజు వెంకటేశ్వర్లు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సినిమాకు వెళ్లడు, తిరిగిరాగానే నాయన తిట్టాడట. అంతే ఇల్లువదిలి బయల్దేరాడు. ఏకో రైలెక్కాడు. నేరుగా గూడూరు స్టేషన్లో దిగాడు. దిగాడో, దించేశారో తెలియదు



—ఫోటో: బి. సురేంద్రనాథ్

ఈ వెంకటేశ్వర్లు మీకు తారసిల్లకపోడు. వెంకటేశ్వర్లే కాకపోతే మరొకడు మరొకడు, పేరు ఏదైతేనేం. పదేళ్ళయినా నిండకముందే కడుపుచేతపట్టుకొని కాయకష్టం చేయాల్సిన దౌర్భాగ్యపరిస్థితి వీళ్ళది.

వెంకటేశ్వర్లు కథ విందాం. వీడిది గుంటూరుజిల్లా మంగళగిరి అట. తండ్రి గారి. అనాటినుంచి వాడికి గూడూరు రైల్వేప్లాట్‌ఫారమే ఇల్లూవాకిలీ అయింది.

గూడూరు స్టేషన్లో అన్ని రైళ్ళు వాడివే: అన్నిట్లోనూ వాడు ఉద్యోగం చేస్తాడు. కోరమాండల్‌లో ఎక్కుతాడు. టిటిలో దూరుతాడు; తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో దొరుకుతాడు. అప్పటికే పేద

—కొరవ 8 పేజీలో

సేద్యపు భూముల విక్రయం

ప్రాజెక్టు ముంపు గ్రామముల రైతులకు సదవకాశము

నెల్లూరుజిల్లా పొదలకూరు తాలూకా అమ్మవారిపాళెం, నేదురుపల్లి, బత్తులపల్లి గ్రామములలో 10 ఎకరముల నుండి 40 ఎకరములవరకు ప్లాట్లుగా మెట్ట మాగాణి తోట భూములు నిమ్మ, వరుగు, యూకలిప్టస్, పొగాకు సాగుకు లాయకైనవి అమ్మబడును.

1) అమ్మవారిపాళెం గ్రామంలో బత్తులపల్లి రోడ్డు ప్రక్కనే 40 ఎకరముల మెట్ట భూమి.

2) నేదురుపల్లి గ్రామములో 12 ఎకరముల మరియు 7 ఎకరముల ప్లాట్లు, నీటివసతి యున్నది, కాలిబాట కలవు. మైకా ఏరియా

3) బత్తులపల్లి గ్రామంలో 1) 14 ఎకరముల మెట్టలో 4 ఎకరముల చెరువు పారుదల మాగాణి-తోట 10 ఎకరములు ఇల్లు బావి, ఇంజను పశువులతోసహా 2) బావితో 12 ఎకరముల మెట్ట. 20 ఎకరముల ప్లాటు మెట్ట, కొనదలచినవారు క్రిందివారితో సంప్రదించవచ్చును.

యస్. వి. సంజీవయ్య
కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎదురుగా
16/726 రంగనాయకులపేట-నెల్లూరు
ఫోన్: 5541 పి.పి.



OFF - SEASON PRICE

ALLWYN

REFRIGERATORS

(LIMITED STOCKS)

—: CONTACT :—

AUTHORISED MAIN DEALERS & SERVICE CONTRACTORS

బాబు ఎలక్ట్రానిక్స్ - కాపువీధి - నెల్లూరు ఫోన్: 4212

చీలు రోడ్డులో చెరకు రైతు

చక్కెరా, బెల్లమూ, దిక్కులేచని పరిస్థితిలో చీలురోడ్డులో ఈనాడు నిలబడివున్నాడు చెరకురైతు. అంతే గిట్టుబాటుకావి. అద్వాంతకూరాదాని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు తాను పండించిన చెరకును చక్కెర ఫ్యాక్టరీకివ్వడమూ లేక, తన శ్రమకు తగిన ఫలితాన్నిచ్చే బెల్లం తయారీకి పూనుకోవడమూ. ఇదీ ఈనాడు రైతుకు ఎటూ తేల్చుకోలేని సమస్యఅయింది.

చెరకుకు కేంద్రం నిర్ణయించిన ధర అవాస్తవికంగా, అన్యాయంగా వుంది. ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే రైతునోటికొట్టేదిగా, రైతును నిలువునా ముంచివేసేదిగా వుంది. వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం సిఫారసుచేసే ధరలే చాలా తక్కువగావుంటాయి; రైతుకు గిట్టుబాటు కానివిగా వుంటాయి. ఇప్పుడు చెరకుకు సంబంధించికూడా ధరల నిర్ణాయకసంఘం టన్ను రూ 160 లు కాలేల సిఫారసుచేస్తే ప్రభుత్వం దాన్ని రూ 135 లుగా నిర్ణయించింది. సంఘం నిర్ణయించినధరే సరిపోనిదనుకుంటే, ప్రభుత్వం దాన్ని కూడా తగ్గించడం రైతు నోరుకొట్టడంకాక మరేమవుతుంది?

వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయంలో ప్రభుత్వం మొదటినుంచి అన్యాయంగానే వ్యవహరిస్తూవుంది. అన్యాయంగానేకాదు, పక్షపాతాన్ని కూడావ్యక్తపరుస్తున్నదనే విమర్శనైతం కేంద్రప్రభుత్వంమీద వుంటున్నది. వరి గోధుమ మధ్యనేకాదు, రాష్ట్రం రాష్ట్రం మధ్యకూడా వివక్షత చూపుతున్నదనే విమర్శకూడా వుంటూంది. ఎన్ని విమర్శలొచ్చినా, ఎంత ఆందోళన జరిగినా కేంద్రానికి చీమకుట్టినట్లుకూడా వుండకపోవడం విచారకరం.

ఈ సంవత్సరం రాష్ట్రానికి కేంద్రం నిర్ణయించినధర మరింతదారుణంగావుంది; మార్కెట్ లో అయితే కనీ విని ఎరుగనంత ఎక్కువగావుంది. వరి వేసిన రైతు మంచి ఆదాయం పొందగలుగుతున్నారు. కానీ చెరకు వేసిన రైతు సంవత్సరం పాటు ఖర్చుపెట్టి తగిన ప్రతిఫలం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నా, ఆఖరుకు లాభంలేనందున, నష్టము ఎదురవుతున్నాయి. వరి ఐదుల చెరకు వేసుకోవడం ఎందుకు తెలివితక్కువ అని రైతు చింతించవలసి వస్తున్నది. రైతులలో ఇటువంటి వైరాగ్య విస్పృహలు ఎక్కడకు దారితీస్తాయి? చెరకు సాగులో చేయిల కాల్చుకున్న రైతు ఆ పొరపాటును సవరించుకుంటాడు; చెరకును వ్యతిరేకిస్తాడు, లాభదాయకమైన మరొక పైరు సాగుచేసుకుంటాడు. అప్పుడేమవుతుంది? చక్కెర ఫ్యాక్టరీలు మూతపడతాయి, లేకుంటే బెల్లతినిపోతాయి దాని దుష్ఫలితాలు అనేకం. అటువంటి దుస్థితి ఏర్పడాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వాంఛిస్తున్నాయా?

ధాన్యంకాని, చెరకుగాని కేంద్రం తక్కువధర నిర్ణయించి నప్పుడు రాష్ట్రప్రభుత్వం రైతులనాదుకొంటున్నది. గత సంవత్సరం చెరకుకు కేంద్రం ప్రకటించినమద్దతుధర 13?

జమీన్‌రైతు

రూపాయలుమాత్రమే. కానీఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం టన్నుకు అరవై రూపాయలు అదనంగా చెల్లించడానికి అంగీకరించి, జనవరివరకు ఆవిధంగానే నిధులు విడుదలచేసింది. కానీ తర్వాత అధికారానికివచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ధరలోని ఆ తేడా మొత్తాన్ని మొదట చెల్లించక, మీనమేషాలు లెక్కించింది. తటపటాయించింది. ఆఖరుకు అక్టోబరులో కాలోయ రెండు తడవలుగా ఆనిధులు విడుదలచేసింది. నిధుల విడుదలలో జరిగిన జాప్యం వల్ల, అలసత్వం కారణంగా కాముయిస్తుందంటు గురికావలసి వచ్చినందువల్ల రైతులకు ప్రభుత్వంవల్ల నమ్మకం పోయింది. తత్ఫలితంగా రైతులు కొత్తగా చెరకుసాగు చేయక పోగా, కొందరు వున్నదాన్నికూడాతీసివేశారు. దేశం మొత్తంమీద చెరకు సాగు విస్తీర్ణం గతసంవత్సరంకంటే ఈ ఏడు పెరగగా, మనరాష్ట్రంలో తగ్గిపోవడానికి కారణం ప్రభుత్వ విధానమనేది స్పష్టం.

ఈసంవత్సరమూ ఇంతవరకు రాష్ట్రప్రభుత్వ వైఖరి వెల్లడికాలేదు. గతప్రభుత్వం చెల్లించినట్లుగా తేడా రేటును చెల్లిస్తుందో లేదో తెలియడంలేదు. కపీసం ఎక్కువలేకుంటే పోయింది, గత సంవత్సరం ఇచ్చిన రేటైనా రైతుకు ఈ సంవత్సరం వస్తుందో లేదో తెలియడంలేదు. క్రషింగ్ సీజను ప్రారంభమైంది; రాష్ట్రంలో అనేకమిల్లులు పనిమొదలుపెట్టాయి కానీ ప్రభుత్వంమాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా నిదానంగా ఆలోచిస్తూ కూర్చొనివుంది. ఈ పరిస్థితివల్ల చెరకురైతు అయోమయంలో సందిగ్ధంలో పడిపోయివున్నాడు.

కోవూరు సహకార చక్కెర కర్మాగారం కూడా ఈ నెల 22 తేదీ నుండి క్రషింగ్ ప్రారంభిస్తుందట. మొదలే ఫ్యాక్టరీకి తగినంత చెరకు విస్తీర్ణం లేదు; కొత్తగా వేసినదానికంటే, కార్పిపైరే ఎక్కువగా వుండవచ్చు. ఈనాటివరకు తనకు ఏ ధర వస్తుందో తెలియని రైతు ఆలోచనలో పడిపోయివున్నాడు. బెల్లానికిమంచిధర వుంది. బెల్లం దిగుబడిమీదకాని, లేక చెరకు దిగుబడినిబట్టి కాని కాంట్రాక్టుకు తీసుకొని తమబాధ్యతతో బెల్లం ఉత్పత్తిచేసేవారు నెల్లూరులో దిగివున్నారు. వారు రైతుకు అడ్వాన్సుగా కొంత ధనంకూడా చెల్లిస్తున్నారని, కొందరు రైతులు ఈ పాటికే తమ చెరకును బెల్లం ఉత్పత్తికిచ్చివేశారని తెలుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వంకాని, లేదా ఫ్యాక్టరీగాని అధికధరకు హామీ ప్రకటించకుండా రైతుకు వచ్చేది కేంద్రం నిర్ణయించిన రూ 135 లే అయితే, రైతుల్లో చాలమంది బెల్లం వైపుకే మొగ్గవచ్చునేమోననిపిస్తుంది. దీనివల్ల ఇప్పటికే తీవ్ర నష్టాలలోవున్న ఫ్యాక్టరీ కోలుకోలేని స్థితిలో పడిపోతుంది. వచ్చే సంవత్సరం చెరకు సాగువిస్తీర్ణం మరీ పడిపోయి, ఫ్యాక్టరీ మూతబడే ప్రమాదం ఏర్పడుతుంది ఇటువంటి పరిస్థితి వాంఛనీయం కాదు. చక్కెర ఫ్యాక్టరీని పెట్టుకొని, తమ చెరకును బెల్లానికి వినియోగించడం రైతుకూ సంతోషంకాదు. అలా చేయడం భావ్యమూ కాదు. చక్కెరఫ్యాక్టరీ-బెల్లంతయారీ చీలురోడ్డులో నిలబడివున్న చెరకు రైతును, ఫ్యాక్టరీ మార్గానికి మళ్ళించడం ప్రభుత్వధర్మమని, గతసంవత్సరంకంటే తక్కువకాని ధరను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఇదీ రాజకీయపుటెత్తుగడే!

రామకృష్ణా స్టూడియోస్‌ను జంటిదియేటర్లుగా మార్చేప్రయత్నం విరమించుకొన్నామంటూ ఇటీవల ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారి కుమారుడు జయకృష్ణ హైదరాబాదులో ప్రకటించినట్లు పత్రికలలో చదివి సంతోషించాము. ఇన్నాళ్ళకైనా వారికి జ్ఞానోదయం అయింది.

అయితే ఇన్నాళ్ళూ ఈ ప్రయత్నం ఎందుకుచేశారు; ఇప్పుడెందుకు విరమించుకున్నారు? అధికారం వుంది గనుక, తాము ఏమిచేసినా చెల్లిబాటైపోతుందనే ధైర్యంతో, ప్రభుత్వ ఉత్తర్వులనే తారుమారు చేశారు. ఇప్పుడు ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉందని, గాలి ఎదురు తిరుగుతూందని మార్చారు. పెదపల్లి ఉపఎన్నికలు తెలియచేయడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు. తన తండ్రి నానావిమర్శలకు గురికావడం ఇష్టంలేక ఈ నిర్ణయం చేశామని జయకృష్ణ చెప్పారు. విమర్శలు ఈనాడేకాదు; ఆ ప్రయత్నం బట్టబయలైన నాటినుంచీ వస్తూనేవున్నాయి. ఐనా

జనవాణి

రామారావుగారు వాటిని చెవిని పెట్టారు. తన స్వార్థప్రయోజనంముందు ఈ విమర్శలు ఆయనకు ముఖ్యంగా తోచలేదు. ఇప్పుడు తనప్రతిష్ఠ దిగజారిపోతుందని గుర్తించి హఠాత్తుగా ప్లేటు మార్చారు. విజానికిది చిత్తశుద్ధితో నిస్వార్థంగా చేసిన ప్రకటనకాదు; రాజకీయపు టెత్తుగడ మాత్రమే.

నెల్లూరు —ఆర్. వి. సుబ్బారావు

గాంధీబొమ్మేనా?

ట్రంకురోడ్డు సెంటర్లో ఉన్న గాంధీజీ విగ్రహం చూస్తుంటే అది గాంధీబొమ్మేనా అనే అనుమానం కలుగుతుంది. ఎ.బి.ఎం హైస్కూలు ఎదుట వున్న బొమ్మను చూస్తే అది సుభాస్‌చంద్రబోస్‌దేనా అనే సందేహంకలుగుతుంది. టౌన్‌లోనివిగ్రహాలన్నీ ఇంతే.

గాంధీబొమ్మవద్ద ట్రాఫిక్‌ఐలెండ్ ఇదివరలో పెద్దదిచేశారు. తర్వాత దాని చుట్టూ ఫ్లడ్‌లైట్స్ బిగించారు. కొన్నాళ్ళకు గ్రిల్స్ బిగించి గాంధీజీని కటకటాల్లో పెట్టారు; ట్రాఫిక్ సిగ్నల్స్ పాతించారు. నగరాన్ని శోభాయమానం చేయడంలో ఇదీ ఒక భాగమేమో అనుకొన్నాము. ఐతే అప్పుడన్నీ సగంగొప్పేకారు. ఇంకా ఏమేమి చేయబోతారో వేచి చూడాల్సిందే. ముందు ఆలోచన లేకుండా ఇట్లా దబ్బుతగలెయ్యడం మన మునిసిపాలిటీకే తగివుంది

ఇన్ని మార్పులు చేస్తున్నా ఆ విగ్రహం మాత్రం గాంధీదేనా అనే అనుమానం పీడిస్తూనే ఉంది. దాన్ని మార్పించి, కొన్ని గుర్తు వద్దదానికి పీలయ్యే మంచి కాంశ్య విగ్రహాన్ని నెలకొల్ప కూడదా?

నెల్లూరు —జి. ఆర్ నేసకొమ్మ

ఎన్నాళ్ళీ రిజర్వేషన్లు?

సమాజంలో వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధికోసం కుల ప్రాతిపదిక మీద రిజర్వేషన్లుపెట్టడంన్యాయమేకాని, వాటికి కాలపరిమితిఅంటూ లేకపోవడం మంచిది

—కొం: 8 వ పేజీలో

భారతదేశ మంతటా
విరివిగా అమ్మబడుచున్నవి
ప్రతి ఇంటా వుండతగినవి

సుమ్మిత్ మిక్సర్లు
జీవితపర్యంతం ఉచితసర్వీసింగ్

సేల్సు మరియు సర్వీసింగ్

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి — నెల్లూరు
ఫోన్ : 4212



అభినందనీయం

కావలిలో రోటరీక్లబ్బువారు దాదాపు రూ 6 వేలు వెచ్చించి, పబ్లిక్‌లైబ్రరీ ఆవరణంలో పెన్షనుదార్లకొరకు విశ్రాంతి గృహం నిర్మించారన్నవార్త (నవంబరు 25 జిల్లావార్తలు) చదివి సంతోషించినాను. ఇటువంటి వసతికల్పించడం రాష్ట్రంలో ప్రథమమనికూడా వ్రాశారు. ఇది చాలా గొప్పవిషయం; అభినందనీయం.

మేము-మీరు

కావలిలోనే 1400 మంది పెన్షనుదార్లు వున్నారంటే, ఇకజిల్లా కేంద్రమైన నెల్లూరులో అంతకు రెట్టింతలైనా ఉంటారు. ఐతే నెల్లూరు లైబ్రరీఆవరణంలోపెన్షనుదార్లకు ఎటువంటి వసతి

—కొరవ 8 వ పేజీలో

• శ్రద్ధాంజలి •



మా అభివృద్ధికి కారకులు, అనురాగమూర్తి

చదలవాడ బలరామయ్యనాయుడుగారు

4-12-83 తేది స్వర్గస్తులైనారు

వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కర్మకాండలు

22-12-83 తేది గురువారం గూడూరు తాలూకా లక్ష్మీనృసింహపురములో స్వగృహమున జరుగును.

ఇట్లు:

చదలవాడ చిన్నయ్య V. M., శ్రీహరినాయుడు

మరియు కుటుంబ సభ్యులు

పది పన్నెండు రకాల కీటకాల బెడదలో

మిరప

ఆర్. పద్మనాభం
వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు
రైతు శిక్షణాకేంద్రం, నెల్లూరు

నెల్లూరుజిల్లాలో మిరప సుమారు 15 వేల ఎకరాల్లో విస్తారంగాసాగవుతూంది. కావలి, పొదలకూరు, గూడూరు, వింజమూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, కావలి, కోవూరు, వెంకటాచలం, ఆత్మకూరు, ఉదయగిరి సమితుల్లో విస్తారంగాను ఇందుకూరుపేట, బుచ్చి, కోవూరు సమితుల్లో తక్కువ విస్తీర్ణంలోనూ మిరప వేస్తున్నారు. ముఖ్యంగా జి 3, జి 5, ఎ. ఎ. 88 (సింధూర), జ్వాల అనే రకాలు వేస్తారు.

మిరపపైరుకు కీటకాల బెడద ఎక్కువ. దాదాపు పదిపన్నెండు రకాల కీటకాలు ఆశించి నష్టపరుస్తాయి. మన ప్రాంతంలో ఒకరకం వేరుపురుగు, మూడురకాల రసాన్నిపీల్చే పురుగులు, కాయతొలిచే పురుగు మొదలైన వాటివల్ల ఎక్కువ నష్టం కల్గుతుంది. వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవి.

వేరు పురుగు :

ఇది లావుగా తెల్లగా రెండు అంగుళాల పొడవుగా వుండి, తల గోధుమ రంగులో వుంటుంది, నేలలో వుండి మొక్కల వేళ్లను తినడంవల్ల అక్కడక్కడ మొక్కలు వడలి వాడిపోతాయి.

దీని నివారణకు నాట్లకు ముందు నేలలో ఆల్డ్రిన్, లేదా హెప్టాక్లోరా, క్లోరడేన్ 5 శాతం పొడినిగాని, లేక బిహెచ్‌సి 10 శాతంపొడిని హెక్టారుకు (2 1/2 ఎకరాలు) 40, 50 కి. గ్రా. వెదజల్లాలి. చివరిదుక్కిలో 500-600 కిలోల వేపపిండి వేయడం మంచిది. ఇది వేరుకు బలం యివ్వడమేకాక, వేరుపురుగును పారదోలుతుంది కూడా. ఈ పురుగులు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఫోరేట్ 10 శాతం గుళికలు హెక్టారుకు 15 కిలోలు, లేదా కైనల్ఫాస్ (కైతస్తాన్. పాల్వరిప్స్) 5 శాతం గుళికలు 30 కిలోలువేసి అరికట్టవచ్చు.

ఆకుముడత:

ఈ పురుగులు పెద్దవిగా వున్నప్పుడు గోధుమవర్ణంలో జాలరువంటి రెక్కలు కల్గి 2 మి.మీ. పొడవుంటాయి. పిల్లలకు రెక్కలుండవు. లేత పసుపురంగులో వుంటాయి; 10 రోజుల్లో పెద్దవై రెక్కలు వస్తాయి. ఇవి పైరు వేసినప్పటినుంచి కోతదాకా నష్టం చేస్తూనేవుంటాయి. ఆకుల అడుగునచేరి రసాన్ని పీల్చేస్తాయి; అందువల్ల ఆకులు పైకిముడుచుకొనిపోతాయి. దీన్ని పైముడత అంటారు. మొక్కలఆకులు చిన్నవై వంకరలుతిరిగి మొక్కలు పెరగక గిడసబారిపోతాయి. దీన్ని కొంపితెగులనికూడా అంటారు. వీటితాకిడికి పూతకు మొగ్గంకు విస్తరించి నపుడు పూత నిలవక దిగుబడి నష్టం కల్గించి పంటదిగుబడి 50 శాతం తగ్గిపోతుంది.

దీని నివారణకు మనోక్రొటోఫాస్ (మనక్రాన్) 40 శాతం ఒక మి.లీ లీటరుగాని, డైమిథాయేటు (రోగరు) 30 శాతం 2 మి.లీ. గాని ఫాసలోన్ (జోలాన్) 35 శాతం 2మి.లీ. లేదా మిథైల్‌డెమిటాన్ (మెటాసిస్టాక్సు) 25 శాతం 2మి.లీ.గాని, కార్బరిల్-50 శాతంపొడి మందును 3గ్రా ఒకలీటరు నీళ్లతో కలిపి 15రోజులకొకసారి పిచికారి చేయాలి. పైరు పెరుగుదలను బట్టి 500-750 లీటర్ల మందును హెక్టారుకు వాడాలి. మొనోక్రొటోఫాస్ పురుగుమందులతోపాటు మొక్క పెరుగుదలను ప్రోత్సహిస్తుందని దిగుబడి పెరగడానికి ఉపయోగ పడుతుందని పరిశోధనలవల్ల తేలింది.

పేనుబంక పురుగు

(ఎఫిడ్స్ లేక ప్లాంట్‌లైస్)

పేనుబంక పురుగులు ఆకుపచ్చగా, లేదా ఎరుపురంగులోవుంటాయి. పెద్దపురుగు (గ్రుడ్లు పెట్టక పిల్లలను నేరుగా కనడంవల్ల వీటి సంఖ్య త్వరగా పెరిగి, పిల్లలు, తల్లులు కలిసి గుంపులుగా ఆకుల అడుగున లేతకొమ్మలమీద రసాన్ని పీలుస్తాయి; మొక్కలు నీరసించి గిడసబారతాయి. పురుగులు తేనెవంటి పదార్థాన్ని విసర్జించడంవల్ల తియ్యని పదార్థం కొరకు చీమలు చేరతాయి. విసర్జించిన పదార్థం పెరిగినకొద్దీ బూజు తెగులు సోకి ఆకులు నల్ల బడతాయి. ఇందువల్ల కిరణజన్య సంయోగ క్రియకు చెల్లకు అంతరాయం కలుగుతుంది; మొక్కకు పోషణ లభించక క్షీణించ ప్రారంభమవుతుంది. ఇట్లు నష్టపరచడమేకాక వైరస్ అనే వైరస్ తెగులను ఒక మొక్క నుండి మరొ

—కొరవ 11 పేజీలో

గుజరాత్ వేరుశనగ

మామూలు గుత్తి శనగ కాకుండా, గతసంవత్సరం జిల్లాలో కోట వగైరా ప్రాంతాలలో అధికోత్పత్తినిచ్చే కొత్త రకం వేరుశనగ (గుజరాత్ రకం) సాగుచేయడం జరిగింది. ఎకరాకు వాలగుప్పుట్లవరకు దిగుబడి వచ్చిందని రైతులు చెప్పారు. లాభసాటిదాయకంగా వుందనికూడా అన్నారు.

ఈ కొత్తరకం సాగును గూర్చిన తమ అనుభవాలను, సేద్యపు పద్ధతులను, ఆయ వ్యయాలనుగూర్చి సవివరంగా వ్రాయగలిగితే ప్రకటిస్తాము. సాగు ఆదను సమీపించింది కాబట్టి వెంటనే వ్రాయగలిగితే రైతులకు ఉపయోగకరంగా వుంటుంది.

—సంపాదకుడు జ. రై.

దురాక్రమణలపై యుద్ధం ఎప్పటికీ ఎడతెగదా?

'దురాక్రమణం'మీద హఠాత్తుగా పెద్ద యుద్ధమే ప్రకటించారు. రెవిన్యూ, మునిసిపల్ అధికారులు. 1 వ తేది ఆత్మకూరు బస్టాండు పరిసరాలలో ప్రారంభమైన ఈ 'విధ్వంసకాండ' రోజుకొక ప్రాంతంలో జరుగుతూ కలకలం కల్గిస్తూంది, పోలీసుబలగం ఖద్దునవుండి బంకులు గించులు లేవనెత్తిస్తున్నారు; రోడ్డుమీదకి చొచ్చుకొనివున్న కట్టడాల్ని పడగొట్టిస్తున్నారు. ఈసంగతి ముందుగానే తెలిసి, కొంతమంది తమంతటతామే అంగళ్ల గింగళ్లు ఎత్తుకొని, తట్టాబుట్టా చంకన పెట్టుకొని వెళ్ళిపోతున్నారు. మొత్తమ్మీద అటు దర్గామిట్ట ప్రాంతంనుంచి, ఇటు బ్రోడీపేటదాకా, ఎక్కడచూసినా ఈ దురాక్రమణలపై యుద్ధం సంచలనాత్మకంగా వుంది.

దురాక్రమణలు తొలగించడంతో రోడ్లు విశాలంకావడం, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండాపోవడంవల్ల టౌన్ చూడ దానికి కాస్త 'విరామం'గా కనబడుతుంది. ముఖ్యంగా ఆత్మకూరుబస్టాండు ప్రాంతం చాలా వరకు బాగుపడింది. బస్టాండు లోపలి విచ్చలవిడిగా పెరిగిపోయిన అంగళ్ళ బంకుల్ని లేవనెత్తడంతో బస్సులకు, ప్రయాణికులకు కాస్త హాయి

ఇదీ సింహపురి

అయింది. బస్టాండు వెలుపల కూడా టీబంకులు వగైరాల్ని లేపడంతో ట్రాఫిక్ రద్దీ కాస్త తగ్గినట్లయింది, ఆత్మకూరు బస్టాండునుంచి అటు జేమ్స్‌గార్డెన్స్ వైపు వెళ్ళేరోడ్డులో దారిపొడవునా వర్క్‌షాపులు వెలిసి రాకపోకలకు ఇబ్బందిగా వుండడమేకాక, భద్రతకూడా లేనిపరిస్థితి ఏర్పడివుండేది. వాటిని పూర్తిగా తొలగించి ఆ ప్రాంతానికి కొండంత మేలు చేశారు.

ఐతే ఈ విధంగా టౌనులో దురాక్రమణలపై యుద్ధం ప్రకటించి, బంకులు చిల్లరంగళ్ళ వగైరాలను తొలగించడం గోడలు గీడలు పడగొట్టించడం ఇది ఎన్నోసారి? ఎన్నోసారైందీ తెలియదు గానీ మొదటిసారిమాత్రం కాదు. దాదాపు ఐదు సంవత్సరాల క్రిందట హెచ్. కె. బాబుగారు డి.ఆర్.ఓ.గా వున్నరోజుల్లో ఒకసారి ఇట్లానే దురాక్రమణల తొలగింపచేయడానికి ఒక 'ఉద్యమం' నడిపారు అప్పుడూ ఆత్మకూరు బస్టాండుమీద ఆయన కన్నెర్రజేశారు; ఇంకా టౌనులో రామరతంవరగా పెరిగిపోయిన దురాక్రమణలను నామరూపాలుదేకుండా చేయించారు.

అప్పుడూ ఇట్లాగే దురాక్రమణలు పోవడంతో ట్రాఫిక్‌కు అటంకాలు తొలగిపోయాయని; ఇక టౌను పరిశుభ్రంగా ఉంటుందని అనుకొన్నాము. కానీ సంవత్సరంకూడాగడవకముందే యథాప్రకారం

—కొరవ 10 వ పేజీలో

అయస్కాంత చికిత్స.

రక్తపుపోటు (High & Low) ఉబ్బసము (Asthma) మరియు దీర్ఘకాలపు నడుమునొప్పులు. మోకాళ్ళనొప్పులకు. అయస్కాంత చికిత్సచేయబడును.

డా॥ నాగేశ్వరరావు, M.B.B.S.
వెంకటసుబ్బయ్య కంటి వైద్యశాల.
మద్రాసుబస్టాండ్ రోడ్డు-నెల్లూరు-1

Kelvinator
REFRIGERATORS



AUTHORISED STOCKIST : Phone : 5078
SALES & SERVICE
Sainathan & Company,
NELLORE - 524 001

భవన నిర్మాతలు అగ్రశ్రేణిలో ఎన్నుకొనేవి



చార్మినార్ రూఫింగ్ రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- చౌక అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

ASP/HACP/825/TEL

ఆథరైజ్డ్ స్టాకిస్ట్ : M/s. ఎ. వెంకటేశ్వర్లు & సన్స్
ట్రంకు రోడ్డు, నెల్లూరు - 524 001
ఫోన్ 5002, 4417

శిక్షణా ఇవ్వడం లేదు- ఉపాధీ కల్పించడం లేదు!

'సెట్నెల్' (SETNEL) అంటే మరేమికాదు-సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెయినింగ్. నెల్లూరుకు మున్సిటా మూడక్షరాలు ముద్దుపేరు. జంటనగరాల్లో సెట్విన్ వుండికదా; దాన్ని అనుకరిస్తూ జిల్లాస్థాయిలో ఏర్పరచిన స్వయంఉపాధి శిక్షణాసంస్థ ఇది. రెండేళ్ళకిందట దీనిని ప్రారంభించారు. నిరుద్యోగులైన విద్యావంతులకు వివిధ రంగాలలో శిక్షణఇచ్చి, సొంతంగా జీవనోపాధి కల్పించుకొనేట్టు చేయడం ఈసంస్థ ఉద్దేశం.

ఉద్దేశమైతే బాగుంది. పథకంప్రణాళికంగావుంది కానీ ఆచరణకు వచ్చేసరికి నిష్ప్రయోజనంగా తయారైంది. మొత్తం 20 వృత్తుల్లో శిక్షణ యిస్తున్నామన్నారు ఎంట్రాయిడరీ టైలరింగ్‌నుంచి కంప్యూటర్ శిక్షణదాకా, రకరకాల వృత్తులు ఏర్పాటుచేశారు. వెల్డింగ్ వుంది; మోటారు డ్రైవింగ్ వుంది; కార్పెంటరీవుంది; ఎలక్ట్రీవుంది; రేడియో

చతికిలబడిన సెట్నెల్ పథకం

రిపేర్లు వగైరాలున్నాయి, ఇంకా ఎంతో ఉపయుక్తమైన వృత్తులనే ఏర్పాటుచేశారు. ఒక్కొక్క వృత్తిలో 20, 30 మంది చేర్చుకొన్నారు. వృత్తిశిక్షణ స్టయిఫెండ్ కూడా యిస్తున్నారు.

ఉద్యోగాలకోసం కాళ్ళరిగేట్టు తిరిగి విసిగిపోయినవాళ్ళు, స్వతంత్రంగా జీవించాలనే కోరిక ఉన్నవాళ్ళు, పరిశ్రమల స్థాపనమీద ఇష్టం ఉన్నవాళ్ళు ఎంతోమంది నిరుద్యోగులను ఈ సెట్నెల్ ఆకర్షించింది. ఇప్పుడు గ్రామోదయ పథకం గ్రామాలలో ఎంతగా యువకుల్ని ఆకర్షిస్తున్నదో, అట్లాగే అప్పుడీ సెట్నెల్ కోసం కూడా నిరుద్యోగులైన యువకులు ఎగబడ్డారు.

ఉద్యోగ శిక్షణ ఇచ్చి గాలికొదిలెయ్యడం కాదు; శిక్షణ పూర్తయిన తర్వాత బ్యాంకుల ద్వారా అప్పునిప్పించి వాళ్ళు ఏ పరిశ్రమో, వ్యాపారమో, లేక ఏ వర్క్‌షాపో పెట్టుకొనేట్టు చూడాల్సిన బాధ్యత కూడా ఈ సెట్నెల్‌మీద ఉంది. అందుకని ప్రభుత్వం ఒక అధికార్ని కూడా నియమించింది.

—కొరవ 7వ పేజీలో

ఉన్నమాట

ఈ 'నా' ఏమిటి అన్నగారూ!

నా వారికి నా శుభాకాంక్షలు అంటూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు మొన్నొక పత్రికా ప్రకటన చేశారు. అందులోని విషయాన్ని గూర్చి పరామర్శించే ముందు రాష్ట్రానికంతటికీ ముఖ్యమంత్రి అయిన రామారావుగారు నా వారికి అని భేదభావాన్ని ప్రదర్శించడమేమిటి? అది విమర్శనీయం కాదా? అని అడగవలసి వస్తున్నది.

'నా' అంటే ఆయన దృష్టిలో తెలుగుదేశంవారనా? లేక తన అభిమానులనా? అదికాకుంటే ఆరుకోట్ల ఆంధ్రులూ తన వారనా? ఆయన అంతరంగికోద్దేశ్యమేమిటో తెలియకుండా దురుద్దేశ్యం ఆపాదించడం వుచితంకాదు కాని; రామారావుగారి పేరుతో ఆ ప్రకటన తయారు చేసినవారుమాత్రం వేర్పాటు భావానికి ఆస్కారంలేకుండా తయారు చేయలేకపోయారేమోననిపిస్తుంది.

రామారావుగారి 'నా వారికి' అనేమాట

యథార్థవాది

చదివినతర్వాత పాతసంగతి ఒకటి గుర్తుకు వస్తున్నది. నీలం సంజీవరెడ్డి గారు కర్నూలులో ఉపముఖ్యమంత్రిగావుండగా ఈవిధంగానే 'మా' 'మీ' అని మాట్లాడేవారు. రాయలసీమ, సర్కార్ల భేదభావంతో అనాడు ఆయన అవిధంగా

—కొరవ 7వ పేజీలో

మొన్న నెల్లూరులో.. నిన్న కావలిలో...

పసిపిల్లలను ఎత్తుకపోయే ముఠా?

పసిపిల్లకాయల్ని అపహరించుకపోయే ముఠా ఏదైనా జిల్లాలో ఉందా? 1 తేది కావలిలో జరిగిన సంఘటన ఈ అనుమానం రేకెత్తిస్తూంది.

షేక్ దావూదంతుల్లా అనే ఆరు సంవత్సరాల పిల్లవాడు 1 తేది ఉదయం 10 గంటల నుంచి కనబడకుండా పోయాడట. ఆ బాలుడు షేక్ ఖాదర్‌బాషా అనే వడ్రంగి కుమారుడట. ఆ అబ్బాయి మొదట బడికి వెళ్లాడేమోననుకొన్నారట, కానీ మధ్యాహ్నమైనా ఇంటికి రాకపోయేసరికి పెద్దవాళ్ళకు అనుమానం కల్గిందట. ఊరూ వాడా అంతా గాలించారు. ఎక్కడా కనబడలేదు.

ఇదిట్లావుంటే, కావలికి ఉత్తరంగట్టు మూడుకిలోమీటర్లలో ట్రంకురోడ్డు ప్రక్కన చెత్తకుప్పలో పసిపిల్లవాడిమూల్గు వినిపించిందట. దారినపోయేవారెవరో ఆ మూల్గువిని దగ్గరికి వెళ్ళి చూసే సరికి, రోడ్డుకు 60 గజాల దూరంలో మడవ పక్కన గుంటలో దావూదంతుల్లా పడివున్నాడట. ఎవరో చెత్తలో రాళ్లకింద కప్పి అక్కడ పారేసి పోయినట్లున్నారు. ఒంటిమీద దెబ్బలు; అక్కడక్కడ గాయాలున్నాయట. స్పృహలేని స్థితిలో పడివున్న ఆ పిల్లవాణ్ణి తెచ్చి కావలి హాస్పిటల్లో చేర్చారట. తర్వాత ఆవిషయం పిల్లవాడి తల్లిదండ్రులకు తెలిసి, పిల్లవాణ్ణి ఇంటికి తెచ్చుకున్నారు.

అంతదూరం ఎట్లా వెళ్లావు, ఎవరు తీసుకెళ్లారు, అని అడిగితే, ఆపిల్లవాడు ఏమీ చెప్పలేకున్నాడు. ఆరేళ్ళ పసివాడు స్వయంగా మూడుకిలోమీటర్లు నడచివెళ్ళి వుంటాడనుకోలేము. ఎవరైనా తీసుకపోయుండాలి. ఎవరు తీసుకపోయారు? ఎందుకు తీసుకపోయారు? ఎట్లా తీసుకపోయారు? అపహరించుకపోవాలనే ఉద్దేశంతో తీసుకపోయివుంటే, అక్కడెందుకు వదిలేసిపోయారు? పిల్లవాడి ఒంటిమీద గాయాలెందుకున్నాయి? వదిలేసినా రోడ్డుమీద కాకుండా, చెత్తలో కప్పిపోవడమేమిటి? తనకు ఏమి జరిగిందీ, తాను అంతదూరం ఎట్లా వెళ్ళిందీ ఆ పిల్లవాడు

జిల్లా వార్తలు

చెప్పలేకున్నాడంటే కారణం ఏమిటి?

ఈ సందేహాలకు సమాధానాలులేవు. పోలీసు దర్యాప్తుచేస్తున్నా అందులోనూ సమాధానాలు దొరకతాయనే నమ్మకం లేదు. ఆ తల్లిదండ్రుల అదృష్టంవల్ల పిల్లవాడు దొరికాడు, అంతవరకు సంతోషించవచ్చుకానీ అసలీసంఘటనలెందుకు జరుగుతున్నాయి? ఇదొకటే కాదు. పదిరోజులనాడు నెల్లూరులో మరొకటి జరిగింది.

చిన్నబజారులోని శాంతిలాల్ జువలర్స్ యజమాని పుటర్‌మల్ కుమార్తె మమత అక్టోబరు 18 తేది సంధ్యాహ్నం 2 గంటలప్పుడు అదృశ్యమైపోయింది. అంతే; ఇంతదాకా ఆచూకీ లేదు. పాపం, ఆరేళ్ళ పసిపిల్ల, ముద్దుగా ఉంటుంది, ఐతే మాటలు వచ్చిరావు. మమ్మ పప్పు అని మాత్రం అనగలదట. ఎవరైనాపిలిస్తే వెంటవెళ్తుందట. దేశమంతా గాలించారు. పత్రికల్లో వేశారు. రేడియోలో చెప్పించారు. ఎక్కడెక్కడికో మనుషుల్నిపంపి వెతికిస్తున్నారు. ఐనా ఫలితం లేదు.

ఏమైపోయిందీ పాప? ఎక్కడికైనా వెళ్ళివుంటుందా అంటే చిన్నవయస్సు, పైగా మాటలుకూడారావు. ఏమైనా ప్రమాదానికి గురిఅయివుంటుందా అంటే, ఈపాటికి ఆచూకీ తెలిసివుండాలి. ఎక్కడికీ పోక, ఏప్రమాదానికీ గురికాక, మరేమైవుంటుంది? ఎవరైనా ఎత్తుకపోయుండాలి. ఆ ఎత్తుకపోవడం డబ్బు గుంజడానికైవుంటే, ఈ పాటికే బాబులు రాసేవారు.

—కొరవ 7వ పేజీలో

.. సంస్మరణ



పూజ్యులు - పవిత్రమూర్తి
మా తండ్రి
రామిరెడ్డి దశరథరామిరెడ్డిగారు
(మాజీ అధ్యక్షుడు, పంచాయితి సమితి-వెంకటాచలం)

పరమపదించి 9- 2-53 తేదికి యేడాది నిండింది. ప్రథమవర్ధంతి సందర్భములో ఆ పవిత్రమూర్తికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఆర్. రామమోహనరెడ్డి M.B B.S.,
ఆర్. నరేంద్రకుమార్‌రెడ్డి సర్పంచ్-ఉనకపాళెం
ఆర్. విజయభాస్కర్‌రెడ్డి.

ఆహ్లాదకరమైన
విశ్రాంతి భవనంలో
ఆనందాన్ని కలిగించే
వంటకాలు!

నూతన యాజమాన్యంలో
అనుభవజ్ఞులైన పనివారలతో
ప్రజల రుచులకనుగుణంగా
హోటల్ సింహపురి
రెస్టారెంట్ A/C
రైల్వేస్టేషన్‌రోడ్డు - నెల్లూరు
ఫోన్ : 4671

.... టీపార్టీలకు, డిన్నర్లకు మమ్ము సంప్రదించండి
.... పార్కింగ్‌కు ఎంతో సౌకర్యం.

నెల్లూరు ముచ్చట్లు
విమర్శకుడు

మంత్రిగారి మకాం

జిల్లా ఇంచార్జిమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు 9 తేదీనుంచి ఐదురోజులు జిల్లాలో మకాం చేస్తున్నారు. కార్యక్రమం దట్టంగానే వుంది. పరమూలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతోపాటు, బహిరంగ మీటింగులు. అధికార కార్యక్రమాలతో అనధికార కార్యక్రమం కూడా కలగాపులగం చేసి, ప్రతిచోట పార్టీ కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేశారు. మొత్తంమీద అరకొర తీరికతో మాదిరి సాగేట్లుంది. కార్యక్రమ వివరాలు ఇవి.

9 తేదీ మధ్యాహ్నం తిరుపతినుంచి రాక. మొదట నాయుడుపేట తాలూకా అన్నమేడు. తొమ్మల హరిజనగిరి, తర్వాత గూడూరు; సాయంకాలం కోట. 10 తేదీ ఉదయం సైదాపురంమీదుగా రాపూరు; అక్కడినుంచి పొదలకూరు; మధ్యాహ్నానికి నెల్లూరు; సాయంకాలం ఉదయగిరితాలూకా జలదేవి; రాత్రి బుచ్చి. 11 తేదీ విడూరు. ఆత్మకూరు. తెల్లపాడు, గుంపర్లపాడు; సాయంకాలం వింజమూరు. కలిగిరి; రాత్రి అన్నవరం, కావలి. 12 తేదీ ఉదయం దగదర్తిపాళెం, 10-30 గంటలకు జి. వ. సమావేశం, మధ్యాహ్నంమీదట కాకివర్లి తొలవర్లి గూడూరు, ఈదూరు, ఇందుకూరుపేట. రాత్రి నెల్లూరులో బహిరంగసభ. 13 తేదీ ఉదయం కోవూరు; తర్వాత గూడూరు సమితి నెల్లటూరు; అక్కడినుంచి వెంకటగిరి. మధ్యాహ్నంమీదట తిరుపతి వెళ్ళడంతో కార్యక్రమం సమాప్తం. పర్యటనల్లో తాను హరిజన వాడల్లో నిద్రచేస్తానని భాస్కరరావుగారి కథనం. మరి ఈ పర్యటనలో ఆయన ఏవాడలో ఉంటారో చూద్దాం.

○ ○ ○

అనంతరాంమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి 17 తేదీ గూడూరు వస్తారు, ఉదయం బురుగుమల్లి, ఉత్తమ నెల్లూరు, గుమపాడు; సాయంకాలం కోవూరు తాలూకా ముదివర్తి. పెమ్మారెడ్డి పాళెం 18 తేదీ కోవూరుసమితిలో పర్యటన; రాత్రి హైదరాబాదు.

వాకౌట్

మున్సిపల్ కౌన్సిల్ సమావేశమంటే తప్పక రావాల్సింది వాకౌట్లుగానే వుంటున్నది నెల్లూరులో సేరకు; అప్పుడప్పుడు యింతే. ఆ ఆనవాయితీప్రకారం మొన్న 6 తేదీ జరిగిన నెల్లూరుకౌన్సిల్లో వైస్ ఛైర్మన్ వివేకానందరెడ్డి వర్గం వాకౌట్ చేసింది. కౌన్సిల్లో ఇప్పుడంతా సారాంశంగా కాంట్రాక్టర్లకు సంబంధించే వుంటాయిగదా! మొన్న అన్నిటిపై ఇంత పెద్దరంగా జవాబు చెప్పారట; దానిమీద రగడ.

ఎ. సి. రాజీనామా

చుక్కలాగా అన్నతోటి పత్రికలో బొమ్మవేయించుకొని 'తమ్ముని'తోటి చైతన్యంగా వర్తకటిస్తుంటే ఎ.సి. శాసనసభకు రాజీనామా ఇచ్చారంటారేమిటి? మేము నమ్మం; అంత త్యాగం చేయడానికి ఆయన అంత సర్వసంగ పరిత్యాగి ఏమి!

బిడ్డల్ని చంపింది- తానూ చచ్చింది!

ఆత్మకూరుతాలూకా తెల్లపాడులో 6 తేదీ రాత్రి నందా రమణమ్మ (35) అనే హరిజనయువతి తనకన్న బిడ్డలిద్దర్ని బావిలోపడేసి, తానూ దూకి చచ్చిందట. అది కన్నకడుపో, కసాయిగుండెనో! రమణమ్మ భర్త మునలయ్యకు మరొకస్త్రీతో అక్రమసంబంధం ఉందట; ఆకారణంగా భార్యాభర్తలు తగువులాడుకొంటుండేవారట. ఆరాత్రికూడా ఇద్దరూ ఘర్షణపడ్డారట. మర్నాడుఉదయం రమణమ్మ, పదకొండేళ్ళ కుమార్తె జయ, ఇంకొకపసిబిడ్డ కనబడక పోయేసరికి ఊరూ వాడా వెతికారట చివరికి బావిలో తేలాయి మూడుశవాలు! కడుపారా కని పెంచినబిడ్డల్ని బావిలోవేయడానికి తల్లికి చేతులెట్లావచ్చాయో!

పెంచలకోన యాత్ర వైకుంఠయాత్ర అయింది!

కళ్ళు చెమరిగాయే దుర్ఘటన.

ఒళ్ళు గగుర్పొడిచే ఘోరప్రమాదం గుండె చెరువయ్యే విషాద దృశ్యం.

బుచ్చిరెడ్డిపాళెం నుంచి ఒక లారీలో దాదాపు 60 మంది పెంచలకోనకు బయల్దేరారు. దారిలో పెనుబర్తివద్ద లారీ బోల్తాపడింది. ఎనిమిదిమంది చనిపోయారు.

7 తేదీ జరిగింది ఘోర ప్రమాదం. బుచ్చి పంచాయతీలో అటెండర్‌గా పని చేస్తున్న గుండాలతిన్న భాస్కర్ తన కుమారుడికి తలనీలాలు తీయించడానికి పెంచలకోన బయల్దేరాడట. ప్రయాణానికి ఒక లారీ కుదుర్చుకొన్నాడట. ఎటూ లారీపోతుందిగదా యాత్ర వెళ్ళివద్దాం అని ఇరుగుపొరుగు బంధుజనమంతా లారీ ఎక్కారట, అంతా సరదాగా బయల్దేరారు.

రాపూరుతాలూకా పెనుబర్తి దాటి అరంకతియపాళెం వచ్చేసరికి లారీ గబుక్కున బోల్తాపడిందట. ఎందుకు బోల్తాపడిందీ ఎవరూ చెప్పలేకున్నారు. ఏదో అడ్డంవచ్చింది, బ్రేకు వేసేసరికి బోల్తాపడిందంటున్నారు; రెండు దారుల్లో ఒక దాంట్లోనుంచి మరొకదాంట్లోకి తిప్పడంతో జరిగిందంటారు. ఏదైతేనేమి

8 మంది దుర్మరణం
ఐదుగురికి గాయాలు

మంచి వేగంగా పోతున్న లారీ తల్లక్రిందులైపోయింది. అంతే; ఆలారీక్రింద పడి ఎనిమిదిమంది అక్కడికక్కడే ప్రాణాలువదిలారు చనిపోయినవారి పేర్లు ఇవి—

గుండాలతిన్న భాస్కర్ భార్య వెంకటరమణమ్మ (30). కుమార్తెలు ప్రశాంతి (4) ఉషారాణి (10); మామ అలూరు రంగయ్య (60) కాపోలు లక్ష్మీకాంతమ్మ (45). శీమన వెంకటరమణయ్య (25). పొన్నపోలు సుబ్బయ్య (25) (పాపం, అతనికిటీవలనే పెళ్ళి అయింది) మందాడ్రి రాఘవయ్య (60).

రాఘవయ్య డ్రయివరు, ఒక కథనం ఏమిటంటే. పొదలకూరువద్ద లారీ ఆపి, అందరూ మధ్యాహ్నంభోజనానికి దిగారు కూరగాయలు కొనుక్కున్నారట, ఆసమయంలో డ్రయివర్ రాఘవయ్య మస్తుగా తాగివచ్చాడని; ఆ మత్తులో డ్రైవ్ చేయడంలో లారీని బోల్తాకొట్టించాడని అంటారు. తలవెంట్రుకలు తీయించాల్సిన పసికొండను నెలల పిల్లవాడు మాత్రం క్షేమంగా బయటపడ్డాడట. లారీకింద చితికిపోయిన రెండు శవాలను తీయడానికి రెండుమూడు గంటలు పట్టిందట.

జాయింట్ కలెక్టరు శ్రీ బి.వి.ఆర్. కృష్ణారావు ఎస్.పి శ్రీ కృష్ణమూర్తి తదితరులు ప్రమాదస్థలానికి వెళ్ళి, శవాలను వెలికితీయించడం, గాయపడినవార్ని హాస్పిటల్‌కు తరలించడం చేయించారు. దాదాపు అందరికీదెబ్బలే, ఐదుగురికి మాత్రం బలమైన గాయాలు; వాళ్లుకోలుకుంటున్నారు.

లాడ్జిలో డబ్బు మాయం?

ఆర్. టి. సి. బస్టాండు సమీపాన వున్న హోటల్ సిందూర్‌లో 7 తేదీ రూ. 10 వేలు మంత్రంవేసినట్టు మాయమైపోయాయట. కర్నూలుజిల్లా అర్లగడ్డకుచెందిన రామలింగారెడ్డి అనే డాక్టరు ఆ ఉదయం హోటల్‌లో దిగాడట. తన వద్దవున్న రు 10 వేలు పరుపుకింద 'భద్రంగా'దాచిపెట్టి, మరొక రూ. 700లు చొక్కాజేబులో పెట్టి బీరువాలో వదేసి కొడవలూరు వెళ్ళాడట. వెళ్తావెళ్తా గది తాళం రిసెప్షన్‌లో ఇచ్చాడట.

తిరిగి సాయంకాలానికి వచ్చి చూస్తుంటే, భద్రంగా దాచిపెట్టిన పదివేలు లేవు; బీరువాలో వదేసిపోయిన ఏడువందలు ఉన్నాయి. పోలీసులకు రిపోర్టు చేశాడు. హోటల్ బాయ్స్‌ను అనుమానిస్తున్నారు.

కృష్ణంపాడు హత్యలు కొట్టేశారు!

కావలితాలూకా కృష్ణంపాడులో 1982 ఏప్రిల్ 21 తేదీ జరిగిన రెండు హత్యల్ని జిల్లా జడ్జి శ్రీ కె తారానాథ్ విచారించి, నేరాలు నిరూపణ కాలేదంటూ 7 తేదీ కొట్టివేశారు.

గ్రామకక్షలవల్ల ఈ హత్యలు జరిగాయని ప్రాసిక్యూషన్ కథనం. గోగుల పిచ్చిరెడ్డిని పొలాలలో దాకా సుబ్బారెడ్డి మరి 20 మంది హత్యచేశారని ఒక కేసు. ఆ సాయంకాలం గోగుల వెంకట సుబ్బారెడ్డిని మూలంరెడ్డి పాపిరెడ్డి మరి ఏడుగురు చంపారని ఇంకొకకేసు. రెండింట్లోనూ దర్యాప్తుసరిగాజరగలేదనిజడ్జితీర్పు ఇచ్చారు. ఈ రెండుకేసుల్లో ప్రాసిక్యూషన్ తరపున పి. పి శ్రీ టి. రామమూర్తి, ముద్దాయిల పక్షంగా శ్రీ ఎస్ రంగనాథం వాదించారు.

ఆత్మహత్యలో శిక్ష

ఇందుకూరుపేటతాలూకా గుళ్ళపాళెం మజరా వర్దిపాళెంలో మల్లి పార్వతి (18) అనే యువతిని మానభంగం చేయడానికి ప్రయత్నించాడన్న నేరానికి ఉప్పు నాగరాజు (30) అనే ఆర్. టి. సి. బస్సు కండక్టరుకు నాలుగు సంవత్సరాలు శిక్షవిధిస్తూ జిల్లాజడ్జి శ్రీ తారానాథ్ 30 తేదీ తీర్పుచెప్పారు.

పార్వతి పెళ్ళికానిపిల్లట. మే 18తేదీ మధ్యాహ్నం ఆమె ఒంటరిగా ఇంట్లో వుండగా. నాగరాజు ఆమెను మానభంగం చేయబోయాడట; ఆమె ఎట్లో తప్పించుకొని బయటపడిందట, ఐతే అవమానాన్ని భరించలేక. పాపం ఆ అమాయకురాలు మర్నాడు ఆత్మహత్య చేసుకొన్నదట. హాస్పిటల్లో వైద్యంఇచ్చినా చనిపోయిందట.

ఇందులో ప్రాసిక్యూషన్ పక్షంగా పి.పి. శ్రీ టి. రామమూర్తి, శ్రీ పి. వెంకటరత్నం; ముద్దాయి తరపున శ్రీ వి. వీరాస్వామినాయుడు. శ్రీ కె. వి. రమణయ్య వాదించారు.

సంతాపం

వి.ఆ.ఎం. హైస్కూలు మాజీహెడ్మాస్టరు శ్రీ కె రాజరత్నం (82) 1 తేదీ కన్నుమూశారు. ఆయన 1933 నుంచి 1958 దాకా వి. ఆ. ఎం. హైస్కూలు హెడ్మాస్టరుగా, ఆ సంస్థ అభివృద్ధి కెంతగానో పాటుపడ్డారు. ఉత్తమ ఉపాధ్యాయుడు

○ ○ ○

గూడూరుతాలూకా లక్ష్మీనరసాపురం సర్పంచ్‌గా మూడుదశాబ్దాలపాటు ప్రియతముగా పనిచేసిన శ్రీ చదలవాడ బాల రామయ్యనాయుడు (82) అస్వస్థులుగా వుండి 4 తేదీ మరణించారు.

బాష్పాంజలి



స్నేహశీలి, సజ్జన ప్రియుడు

పోకూరు బాబుల్‌రెడ్డి

(ఛైర్మన్, శ్రీ ఉదయకేశ్వర వేణుగోపాల లక్ష్మీనృసింహ స్వాములవారి దేవస్థానము ఇ. గండవరం)

27-11-83 తేదీ స్వర్గస్థులైనారు.

ఆయన మరణం మాకు తీరని లోటు.

ఆ ప్రేమాస్పదుని ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఎల్లసిరి మోహనరావు
అధ్యక్షులు, కోవూరు సమితి

కోడూరు శ్రీరంగారెడ్డి
ఉపాధ్యక్షులు, కోవూరు సమితి

మనుబోలు నర్సారెడ్డి, సర్పంచ్, గండవరం
మరియు ట్రస్టుబోర్డు సభ్యులు

మారంరెడ్డి నారసింహారెడ్డి
సిహెచ్. వరదయ్య
జొన్నా వెంకయ్య

శ్రీమతి కర్తం సుధీర

కేతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి
కొల్లి శ్రీనివాసులరెడ్డి
పశియారా శేషయ్య

లారీలు బాడుగకు కావలెను

విశాఖపట్నం స్టీలు ప్రాజెక్టు పట్టి కోటలకు 8 (టొమ్మిది) లారీలు బాడుగకు కావలెను. పొంమూరు కూలీలను ఏర్పాటు చేయబడియున్నవి. పని డిసెంబరు 3వ వారము నుండి ఎనిమిది నెలలపాటు ఉంటుంది.

వివరములకు :

విడవలూరు ఫోన్ : 63

యేటూరు గోవర్ధనరెడ్డి

శ్రీ లీలామహల్ (ఏ. సి) నెల్లూరులో
1-12-83 నుంచి ఉదయం ఆటకో

ది ఫైనల్ కాన్ఫ్లిక్ట్

ప్రదర్శింపబడును



పెనుబర్తి వద్ద లారీ ప్రమాదంలో హతులు- తిరగబడిన లారీ

జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాత)

కోటీశ్వరాలుగానే బెదిరించి వేంచేసేవాళ్ళు. పైగా పాప ఆచూకీ తెలియజేస్తే మంచి బహుమానం ఇస్తామనికూడా ఫుటో ఇచ్చి ప్రకటించారు. అందువల్లనా ఆ శపరి బిడ్డను అప్పగించవుండేవాళ్ళు. కొంత్తే తప్పకోసం ఎత్తుకెళ్ళాయి వుంటారు. మరెం దెందుకు ఎత్తుకపోయారు?

పసిపిల్లలతో వ్యాపారం సాగించే కిరాతకులున్నారట. బడికి వెళ్తున్న పిల్లల్నో, బజారులో కనబడ్డ పసి శిశువునో మాయమాటలతో మోసగించి ఎత్తుకపోతారట. బొంబాయివైపు వాళ్ళల్లో బిడ్డల్ని కొనే 'కంపెనీ' లున్నాయట, అవి పసిపిల్లల్ని కొని, వాళ్ళను చెయ్యోకాలో లేకుండాచేసి అడుక్కు తమ్మని పంపుతారట. కొన్ని వందల, వేలమంది ద్వారా 'యాచక వ్యాపారం' సాగించి లక్షల కోట్లు గడించిన ఆసాములున్నారట. అటువంటిదేమైనా జరిగి వుంటుందా ఆ పసిపాపకు? చెప్పలేము. ఏమైనా ఈ విషయంలో పోలీసు నివ్వ హోయంగా ఉంది.

జిల్లాలో పసిపిల్లల్ని అపహరించుకపోయే ముఠా ఒకటుంది, అదే ఈ రెండు సంఘటనలకు కారణమైతే. చాలా జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితే. పసి పిల్లల్ని ఒంటరిగా పంపడం, ఆదమరచి వుండడం చాలా ప్రమాదంగా ఉంది.

సూళ్ళూరుపేట కాలేజిగోడు

సూళ్ళూరుపేట వి.ఎస్.ఎస్. డిగ్రీ కాలేజి సమస్యల మడిగుండంలో చిక్కుకున్నట్లుంది. పేరుకు డిగ్రీకాలేజి; కానీ సరైన భవనవసతిలేదు. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హాస్టలు కట్టిస్తామని అధికారులు హామీ ఇవ్వడమేకానీ తెందేళ్ళుగా అది నెరవేరలేదు. త్రాగ డానికి మంచినీళ్లు లేవు; మరుగుదొడ్లు లేవు.

అవన్నీ అటుంచి అసలు లెక్చరర్లే లేరట. డికామిక్ ఆర్ధిక లెక్చరర్లు కావల్సివుంటే. ఒక్కరే ఉన్నారట. బి.ఎ. ఎకనామిక్స్‌లో కూడా లెక్చరర్ల కొరతగా ఉన్నారట. పాఠాలు జరగడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

మూడేళ్ళక్రితం స్థాపించిన సూళ్ళూరు పేట కాలేజియే ఆ గతిలో ఉంటే, ఇక ఈ సంవత్సరం ప్రారంభమైన కొత్త కాలేజిల సంగతి చెప్పేదేముంది? లెక్చ రర్లు లేరు: ఏ వసతి లేదట. అతి దిక్కులేని కళాశాలయిగా ఉన్నాయి.

ఆత్మకూరు
రేషన్ అవకతవకలు

ఆత్మకూరు పల్లిడిబియ్యం పంపకం అవకతవకగా సాగుతూందని మా విలేకరి వ్రాస్తున్నారు. అసలు కార్డుల్లోనే రోపా లున్నాయి. పదెకరాలున్న వారికికూడా పచ్చకార్డులిచ్చారట. ఇండ్లలో అరుగురున్నా ఇద్దరని వ్రాయించుకున్నారట కొందరు.

కార్డు ప్రకారం బియ్యం పంపకం జరగడం లేదట. ఐదుకిలోల బియ్యం, ఒకటన్నర కేజీ చక్కెర ఇచ్చి సరిపెడుతున్నారట. నూనెకూడా అంతేనట. పదెకరాల రైతులుకూడా పచ్చిడీ బియ్యానికి పొన్నారి. పేదలనోడుకొట్టున్నారని ఆత్మకూరు వాసులు అంటున్నారట.

దొంగ కార్డులు పట్టుకొంటున్నామని అధికారులు ప్రకటిస్తున్నారు. ఆ పని ఆత్మకూరులో జరగలేదా? జరిగినా దొరక లేదా?

కమ్మపాళెం
ప్రమాదంలో మరణం

కోవూరుతాలూకా కమ్మపాళెం దగ్గ 4 తేది రోడ్డుదాటుతుండిన పద్మఅనే ఏడేళ్ళ బాలికను లారీగుద్దేసింది. పాపం ఆ బిడ్డ అక్కడికక్కడే మరణించింది, లారీ మద్రాసు నుంచి మిర్యాలగూడెం వెళ్తుండిందట, డ్రయివర్ అరెస్టయ్యాడు.

చెర్లోపల్లి
మానభంగ ప్రయత్నం

రాపూరుతాలూకా చెర్లోపల్లిలో 22తేది ఇద్దరు యువతులను అర్గురు యువకులు మానభంగం చేయబోయారట.

వనువుటిసునీత(16), ప్రమీల(14) అక్కాచెల్లెళ్ళు. వాళ్ళ ఇంట్లో ఎవరూలేని సమయంలో ఒలికివోలు సుబ్బారెడ్డి మరొక ఐదుగురు దూరబడి వాళ్ళను బలాత్కరించ బోయారట; ఆ ఇద్దరూ గట్టిగా అరచి గందర చేయడంతో ఆ ప్రయత్నం కాలికి బుద్ధి చెప్పారట ఇంత దాకా వాళ్ళ ఆచూకీ తెలియ లేదట. పోలీసు గాలిస్తూంది.

ఉన్నమాట

(6 పేజీ తరువాత)

మాట్లాడావని శ్రీ నార్ల వెంకటేశ్వరరావు 'ఆంధ్రప్రభ' లో కార్టూన్లద్వారా విశ్వం వంటిపరెడ్డిని దుమ్మెత్తిపోదలిపెట్టారు. నార్ల ఇప్పుడు ఏపత్రికకూ సంపాదకుడు కాదు; వయసు, అనారోగ్యం, 'ఆంధ్ర జ్యోతి' మూలంగా ఏర్పడిన మనఃక్లేశం వల్ల 'ఇంటిలో' విశ్రాంతి జీవితాన్ని గడుపుతున్నారు. నార్ల కాంగ్రెస్‌వాదిగా రాజ్యసభ సభ్యత్వం చేసినా ఎప్పుడూ స్వతంత్రుడే; ఆయన కలం విశృంఖలమైంది. ఆ నార్లగారు ఇప్పుడు పత్రికనేదైనా నిర్వహిస్తుంటే ఎన్టీఆర్‌గారి 'నావాడు'ను ఉతకకు ఉతకగా సీకపీకగా నాంచి చేతిలో పెట్టివుండే వారేమో? కాని ఈ పరిస్థితుల్లో ఆయన రామారావును విమర్శించివుంటాడని ఈ 'యథార్థవాది' అనుకోలేకపోతున్నాడు. నాల్గు శతాబ్దాల ఇందిరాగాంధీ ఒక రాక్షసి - కనుక ఐదవశతాబ్ది, ఆ రాక్షసి కంటే ఇంకా ఎవరైనా మేలనే అభిప్రాయం ఆయన దృఢంగా నాటుకొని వుండవచ్చు. అదీకాక ఎన్టీఆర్ నార్లను సముచితంగా గౌరవిస్తున్నారు. సత్కరిస్తున్నారు; వారిద్దరి పరస్పర గౌరవాభిమానాలు ఏర్పడివుండవచ్చు ఆ కారణంగాకూడా "యాక్టివ్ జర్నలిస్టు"గా వున్నా. నార్లగారు "అన్న"గారి వ్యవహారశైలిని ద్వేషించే 'నావాడు' అనేమాటను విహార్యంలో తీసుకొనివుండేవారని పిస్తుంది. అప్రస్తుతం, అసందర్భమైనా ఏదో జ్ఞాపకానికి వచ్చి నార్లగారి విషయం ప్రస్తావించినందుకు పాఠకులు క్షమించాలి.

"అన్న"గారు అడిగినసంగతి వదలి చాలదూరం దాటిపోయాను. మొదటి విషయం - ప్రజాభిప్రాయాన్ని తెలుసుకో దలచుకోవడం, అందుకు బహిరంగంగా విజ్ఞప్తిచేయడం ప్రశంసనీయం. అధికారంలోవున్న రాజకీయవాదులు సాధారణంగా మాటమాత్రంకూడా ఇటువంటి సాహసానికి పూనుకోరు. ప్రజాభిప్రాయం తమకు వ్యతిరేకంగా పరిణమిస్తున్నదనే వాస్తవాన్ని పసిగట్టి తమ వైఖరిలో విధానాల్లో మార్పుతెచ్చుకోవాలనే చిత్తశుద్ధితో కూడిన కోర్కెతో ముఖ్యమంత్రి ఈ ప్రకటనచేశారో; లేక తన సహజస్వభావాన్నిబట్టి ప్రజలదృష్టిని మరలించడానికి ఒక ఎత్తుగడగా చేశారో తెలియదు. 'చైతన్యయాత్ర'లోవున్న మీ వారికి తమ అభిప్రాయాలు తెలియజెయ్య వలసిందిగా మీరు సూచించడం పై సందేహానికి ఆస్కారం కల్గిస్తున్నది. మీ శాసనసభ్యులు, మంత్రులు చేస్తున్న యాత్ర మీరాశించినట్లుగా వుంటున్నదను కుంటున్నారా. చైతన్యాన్ని కల్గిస్తున్నదను కొంటున్నారా అన్నగారూ? మిమ్మలను ఒకదానికి మెచ్చుకొనితీరాలి - నామకరణంలో మీనేర్పు అద్భుతం. మీవారి చైతన్యయాత్రలో ప్రజాభిప్రాయం వ్యక్తమవుతుందని మీరనుకుంటే మీరింకా వాస్తవజగత్తులోకి రాలేదనిపిస్తుంది.

మీ పరిపాలనసుగూర్చి మీ వారికి చెప్పమన్నారు. 'మీ'లో మేమూవున్నామని ఒక్కమాటలో చెప్తున్నాము. గతానికి ప్రస్తుతానికి ఎందుకోనూ సయివంత కూడా తేడాలేదు; మార్పులేదు; నిజం చెప్పాలంటే అన్నివిషయాల్లో గతమే మెరుగైనట్లు మేమనిపిస్తున్నది. మీ వేషభాషలతో, వాగ్దానాలతో, వాగాడంబరంతో మోసపోయామని, భ్రమలకులోనైనామని ప్రజలు, ముఖ్యంగా అక్షరజ్ఞానం కలవారు, ఆలోచించగలిగినవారు, పశ్చాత్తాపపడుతున్నారు. ప్రభుత్వం విసిగి పోయిందని అనుకొంటున్నారు. ప్రజల్లో అశాభంగం కొట్టవచ్చినట్లు కనబడుతున్నది. సామాన్యప్రజలకు మీరు కనబడుతున్నారు. వారితో మీసంబంధం నిల్చివున్నది-ఒక్క రెండు రూపాయల బియ్యం పేరే ఇదీ సంగతి!!

రామారావుగారూ! మిమ్మలను ఇంకొకదానికికూడా అభినందిస్తున్నాము. చేసినతప్పు ఒప్పుకోవడం జ్ఞాన లక్షణం అంటారు; అది గాంధేయమార్గం కూడా! అంతరంగిక కారణం ఏమైనా, రామకృష్ణ స్టూడియో విషయంలో మీ సవరింపు అభినందనీయమైంది.

సెట్వెల్

(6 వ పేజీ తరువాత)

ఐతే ప్రభుత్వం ఆడంబరంగా ఆరంభించే పథకాలు ఆచరణలో ఎంతగా నీరుగారిపోయి, నిర్వీర్యంగా తయారవుతున్నాయో ఈ సెట్వెల్‌ను చూస్తే తెలుస్తుంది. ట్రెయినింగ్ అని పేరు; అక్కడ ట్రెయినింగులేదు పాడూలేదు. అసలు శిక్షణ యివ్వడానికి కావలసిన సదుపాయాలుకూడా ఏర్పరిచకుంటే ఇక ట్రెయినింగ్ ఇచ్చేదేమిటి? వాళ్ళు నేర్చుకునేదేమిటి? మోటార్ డ్రైవింగ్, ఫిట్టర్, కార్పెంటర్ వగైరా వృత్తులవార్ని నెల్లూరు ఐ.టి.ఐ.కి కేటాయించారట, ఆరంభంగా అందర్నీ ఏదోఒక సంస్థకో పరిశ్రమకో అనుబంధించాలి అంతవరకూ బాగానేఉంది కానీ వాళ్ళకు అవసరమైన పరికరాలు ఇస్తేగదా? నెల్లూరు ఐ.టి.ఐలో మోటార్ డ్రైవింగ్ శిక్షణకో 19 మంది చేరారట. ఆగస్టు 26 తేది, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెల్లో శిక్షణపూర్తి చేయాలి. మొదటినెలంతా ట్రెయినింగ్ లేదట. అక్టోబరులో దసరాసెలవులు- పదిరోజులు, అంటే. పుణ్యకాలంలో సగం గడచిపోయిందన్నమాట. అప్పటికైనా శిక్షణ ప్రారంభమైందా అంటే, అసలు వాహనాలే లేకపోతే ఎట్లాప్రారంభమవుతుంది? థియరీచెప్పారట కొన్నాళ్లు. డ్రయివింగ్‌లో థియరీ ఎంతకాలం చెప్తారండీ? అసలు థియరీ ఏముంది? బండి ఇచ్చి స్టీరింగ్‌ముందుకూచోబెడ్తే, దానంతటదే డ్రయివింగ్ వస్తుంది. శిక్షణకోసంగాను లర్నర్ లైసెన్స్ (LLR ఇప్పించారట. దానిగడువు ఈనెల 16 తేదీదాకా ఉంది. ఐతే నవంబరు 16 తేదితోనే శిక్షణ పూర్తిఅయింది పొమ్మన్నారట శిక్షణకాలం ముగింపుకొస్తుందనగా. రెండు వాహనాలు కాబోలు ఇచ్చారట. రెండుబండ్లతో 19 మంది నేర్చుకోవాలంటే ఎన్నిరోజులు పడుతుందో చూడండి. ఏకో నక్కలాముక్కలా నేర్చుకొనే లోగా గడువు పూర్తయిందన్నారట.

16తేది తర్వాత వాళ్ళకు టెస్టిస్టా ఉంటుంది; అందులో నెగ్గితే లైసెన్స్ ఇస్తారు. కనీసం 22 తేదీదాకా అయినా మాకు శిక్షణ యివ్వండి అని వాళ్ళు మొర పెట్టుకుంటున్నారు. వినేవాడేడీ? కరెక్టు రమ్మను చెప్పుకోవాలంటే ఇంటిమ్యాక్ష దొరకలేదట. ఎక్జిక్యూటివ్‌సాధిసరుకో చెప్పుకొందామంటే ఆయన అసలు లేరు. ఇప్పటికి మూడుడు ఇ.ఓ.లు మారారట. ఇప్పుడు హైదరాబాదునుంచి ఎవరో వేశారట; ఆయనింకా రాలేదు.

కార్పెంటరీ శిక్షణ అయితే మరీ దారుణంగా వుందట. వాళ్ళకు పరికరాలే లేవట ఇక ఏమి నేర్చుకొంటారు? ఐటిఐలోనో మరికసంస్థలోనో శిక్షణ ఇతే యివ్వగలరుగానీ. వీళ్ళకు పనికరాలు ఎక్కడనుంచి తెచ్చిస్తారు? మొత్తం మీద ఎవరికిపుట్టిన బిడ్డరా వెక్కివెక్కి ఏడ్వడానికి అన్నట్టు తయారైంది సెట్వెల్.

చిత్రమేమిటంటే. ఈ సెట్వెల్ పథకంలో చేరడానికి కనీసార్హత 10 తరగతే అయినా. ఎం.ఏ. ఎంకామ్ పట్టభద్రులుకూడా ఇందులో చేరారు. మొన్న డ్రయివింగ్ శిక్షణ పొందుతున్న కొంతమందినిచూడాము. వాళ్ళలో ఎంకామ్ పట్టభద్రుడు, ఎం.ఎ ఫస్ట్‌క్లాస్‌లో పాసైన యువకుడు ఉన్నారు. ఆ ఎంకామ్ యువకుడన్నాడు- ప్రయివేటు చెప్పుకొని నెలకు రు 1000 లు సంపాదించుకొంటుండేవాణ్ణి. ఈ సెట్వెల్‌లోచేరి రెంటికి చెడిన రేవడినయ్యానన్నాడు.

పథకం మంచిదైనంత మాత్రాన చాలదు. దాన్ని శ్రద్ధగా అమలుచేయాలి. సెట్వెల్ పథకం బాగుంది, కానీ ఆచరణలో అమ్మఅబ్బా చేసంతా తయారైంది.

గూడూరు సబ్‌జడ్జి కోర్టులో

S. C: No. 8 of 82

B. P. No 10 of 83

జి. సుబ్బేరమణ —వాది/పిటిషనర్

ముప్పాళ్ల రమణరాజు

—ప్రతివాది/రెస్పాండెంటు

యీ నెంబరు డిక్రీ మొత్తంసగైరాలు రాబట్టుకోగలందులకుగాను ప్రతివాది రాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తులను 12-12-83 తేదిన పగలు 11 గంటలకు కోర్టువద్ద బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు: గూడూరు తా, కాంత్రి గ్రామంలో ప్రతివాదికి హక్కు అమలుసంగం భూములయొక్క వివరం పట్టా నెం. 8 సర్వే నెం. 101/1 విస్తీర్ణం యె. 4-88 సెంట్లు 0.186 Hc బీడు.

7-4-82 తేదిన గూడూరు A. D. బ్యాంకువారికి ప్రతివాది రు 8400-00 కున్నూ, 7-4-82 తేదిన గూడూరు A. D. బ్యాంకువారికి ప్రతివాది రూ. 7500.00 కున్నూ వ్రాసి ఇచ్చియుండిన ఆ. త. and డిక్లరేషనుకు లోబడివేలం వేయబడును.

వాదియొక్క క్రయం రు. 1500/-

అమీను క్రయం రు. 2880/-

—సి. వి. సుబ్బారెడ్డి,

వాదితరపు అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

మిద్దెమీాలు

పశుపాలమునకు పస్తాకు మనవారు
పట్టిపోయినావే ఎప్పుడట్టు
నమిలి మ్మూళ్ళకేమొ నలైపెద్దలుట
బంధియున్న గ్రాంటు గ్లైతె.

అన్నిమ్యూళ్ళగోన అరపేరజన్నారు
తగ్గుమొగ్గులతను రావులేరు,
వరికిరాదు పని నాతమ్మ అన్నయ్య
తిరిగి ఆలోచించ తీర్చవెవ్వు!

ఎన్నీ వస్త్రదానం

మాదివస్త్రిక్కల్లా పోత్యమ్ము పి త్యాగ
విరతి యుంచుమిందు పీసి కిటికి
బలికి వారమునే చిరిగేసున్నన్న
అవసరమ్ము ఇన్నెమంటికం టె!

పాతస్నేహితుల్ని వప్పైన చదివార
కాసిమీదుకాల్పి కవ్వుతెన్ను
వాటుపురముకనికి రాజు ఎన్నీరెడ్డి
మరచిపోకు మంచి మాటచెవరి!

చోరీ

పట్టపగలె వచ్చు కాళ్ళైపినారంది
బయటచెప్పరాదు బన్నునీరు,
అమ్మెదేమికిన ప్రైవసిత్తా అనిత్తా
వ్రతముచెడిన సుఖమువిలవె తెప్పి?

కల్లిగొల్లిదాంక్ష నెల్లూరిజిల్లాలో
గొంటిగొం! కొంకటి పండుటిడు.

బయటరేసి పంటలండెద్దీ పాకిక్క
వరకపాలకుల్లు వంచిపెట్టు!

పూలకోడిపెట్ట

పూంకోడిపెట్ట పొట్ట్యంకి కదలేరి
పిల్లపెరిగికాలం పోరియర్ప,
యంతలోనె మృత్యు వేట్టుంచివచ్చెంటొ
పొట్టచెట్టుకుంది పొయవిరాత్రి!

కొత్తలాకి కోడిగ్గిర్దంబె గ్రిరికోలా
అరగించెవాణ్ణి అట్టబోసి
అకవేదు బంక, అంగిట్లోకు స్లేటు
పగ్గుపిట్టిపైన్ని పిఠపెట్టు!

ఆంధ్ర ముఖ్యమంత్రి నాగ్రిజప్రాపాయ్య
హైద్రబాదు, అయ్య అపగ్రహిస్తె
కోట్లుకోట్లు చెన్న కోశ్యపారంబెత్త
పాకకిలబ గిడ్లు పంచిపెతర!

జనవాణి

(3 వ పేజీ కొరవ)

కాదు. అందువల్ల ఇతర కులాలకు అవకాశాలు తగ్గిపోవడమేకాక, విద్యాప్రమాణాలు, నర్వీసుసామర్థ్యం కూడా తగ్గిపోతున్నాయి. ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల ప్రవేశ.రీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినవారికికూడా ఈ రిజర్వేషన్లద్వారా సీట్లు ఇస్తున్నారు. వారు ఇంటి పీర్లు, డాక్టర్లు అయి ఎంత సమర్థవంతంగా పనిచేయుగలరనేది మనం ఊహించుకోవచ్చు. పాతకాలంలో చదువుకొన్నవారికి, ఇప్పటి విద్యావంతులకు విద్యాస్థాయిలో ఎంతో భేదం వుండడంకే. అందుకొక కారణం రిజర్వేషన్లద్వారావచ్చిన బోధకులేనని చెప్పవచ్చు.

రిజర్వేషన్లు కొంతకాలం మాత్రమే వుండవలసినప్పటికీ వాటిని నిరవధికంగా కొనసాగిస్తున్నారంటే, ఓట్లకోసమే! ఈ విధంగా రిజర్వేషన్లు కొనసాగించడం వల్ల విద్యాస్థాయి పడిపోతుంది. కాబట్టి ఈ రిజర్వేషన్లను ఉద్యోగాలవరకే పరిమితం చేసి, విద్యాసంస్థలలో ప్రవేశం మాత్రం సామర్థ్యాన్నిబట్టి కల్పించడం మంచిది.

కలువాయ నాగిరెడ్డి రాజశేఖరరెడ్డి

ఆయుర్వేద వైద్యులు

ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం సస్పెండైనవాళ్ళు రిపైర్ కావన్న నెల్లూరుజిల్లాలోని ఆర్. ఎం. పి. లు, మెరిటి అసిస్టెంట్లు కోర్టు స్టే తెచ్చుకోదానికి యూనియన్ సహకరిస్తుంది, కాబట్టి ఒకటిసారి సంఘ సభ్యత్వంపొంది ఎ. పి. ఆర్. రూరల్ మెడికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నెల్లూరుజిల్లా అధ్యక్షుణ్ణి సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు. సహకరించునంది లర్ఏ పింటుగాని, మెటర్నిటీ అసిస్టెంట్లకుగానీ ఇబ్బందులు రావచ్చివుంటే నాకు తెలిసితే సంబంధిత అధికారులతో సంప్రదించగలను.

—కె. చంద్రశేఖరశర్మ,
అధ్యక్షుడు, నె. జిల్లా ఎ. పి. ఆర్. రూరల్ మెడికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్,
వరికుంటపాడు

బాల్యం ఎరుగని బాలకార్మికుడు!

తనగ తొవకలు, సిగరెట్ ముక్కలు, పసి వగైరా చెత్తాచెదారంతో నిండిపోయివుంటుంది కంపార్ట్‌మెంటు. వెంకటేశ్వర్లు తన చొక్కాతో ఆ చెత్తనంతటినీ ఓపిగ్గా తుడుస్తాడు; కంపార్ట్‌మెంటంతా శుభ్రం చేస్తాడు. తర్వాత ప్రయాణికుల వద్దకెళ్ళి చేయి చాపుతాడు. కొందరు పైసలు వేస్తారు. కొందరు వేయరు.

అట్లాంటి బాలుడు వెంకటేశ్వర్లు 10 ఏళ్ళ పసివాడు. గూడూరు స్టేషన్ దగ్గర ఏదో హోటల్లో ఒక రూపాయో అర్థ రూపాయో ఇచ్చి కడుపు నిండా తింటాడు. తర్వాత రాత్రంతా ప్లాట్‌ఫారం మీదనే గడుపుతాడు.

వెంకటేశ్వర్లువంటి పిల్లకాయలు దాదాపు 30 మందిదాకా ఉన్నారు గూడూరు విజయవాడ స్టేషన్లమధ్య. ఇళ్ళలో మంచిపారిపోయిన కొందరైతే కొందరు ఇళ్ళలో వుంటూనే 'సంపాదన'కు వస్తున్నారు. ఒకర్ని యాచించాల్సిన అవసరంలేదు: ప్రాధేయపడాల్సిన పరిస్థితికాదు. తమంతటతామే 'ఉపాధి' కల్పించుకొంటున్నారీ పసిపిల్లలు. రైల్వేవారి పుణ్యమా అని!

రైళ్ళలోనేకాదు, ఫ్యాక్టరీల్లో వెల్డింగ్ షాపుల్లో, మెకానిక్ షెడ్లలో, టీబంకుల్లో హోటళ్ళలో, దాబాల్లో.... అక్కడ ఇక్కడ అని ఎందుకు? ఎక్కడబట్టినా కనపడ్తారీ వెంకటేశ్వర్లు వంటివాళ్ళు మాసినగుడ్డలతో, చింపిరితలతో, లోతుకు పీక్కుపోయిన కళ్ళతో. వయస్సుకు మించిన పనులుచేస్తారు: వయస్సుకుమించిన మాటలు మాట్లాడ్తారు. యజమాని బండబూతులు తిట్టినా పడివుంటారు. టీలు మోస్తారు: పత్రాలు తీస్తారు;

ప్లేట్లు కడుగుతారు: ఇవన్నీ చేస్తారు. వాళ్ళు చెయ్యలేని, చెయ్యకూడని పనంటూ ఉండదు. 14 ఏళ్ళలోపు వయస్సువున్న పిల్లల్ని ఫ్యాక్టరీలు గనుల్లో నియమించడం చట్టప్రకారం నేరం. No child below the age of 14 years shall be employed

2 వ పేజీ కొరవ

to do work in a factory or mine or engage in any other hazardous occupations అని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. అయినా దేశం మొత్తమ్మీద ఈ 'బాలకార్మికుల' సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుందని పరిశీలనల ద్వారా తెలుస్తోంది. 1971 జనాభా లెక్కల ప్రకారం దేశంలో బాల కార్మికుల సంఖ్య కోటి 7 లక్షలైతే, ఇప్పుడు రెండు కోట్లు పైబడిందని అంచనా. ఆడపిల్లలైతే నయమ్మం ఇళ్ళలో అంట్లు తోమడం ఇళ్ళు చిమ్మడం; మగపిల్లలైతే ఫ్యాక్టరీల్లో, వర్క్‌షాపుల్లో, ఎక్కడ పని దొరికితే అక్కడ. నెల్లూరులో దాదాపు 100 మెకానిక్ షాపులుంటే ప్రతిషాపులోనూ ఇద్దరు ముగ్గురికి తక్కువ లేకుండా పసిపిల్లలుంటారు. టౌన్‌బస్సుల్లో సరేసరి. వెల్డింగ్ షాపుల్లో చూడండి. కణకణమండే ఇనుపకమ్మీలు పట్టుకొనో సమ్మెటదెబ్బలు వేస్తూనో, నిప్పురవ్వల్లో పనిచేస్తూనో ఆ చిన్నారి చేతులు.

తమిళనాడులో అగ్గిపెట్టెలు తయారుచేయడంలో ప్రసిద్ధిచెందిన శివకాశి బాలకార్మికులకూ ప్రసిద్ధిఅట. అక్కడ పరిశ్రమల్లో దాదాపు 70 వేల మంది కార్మికులుంటే, వాళ్ళలో హెచ్చుతక్కువ 40 వేల మంది బాలకార్మికులట. మరి దారుణమేమిటంటే ఆ పసిపిల్లలే వేకువనే రెండునంచి బస్సుల్లో వయస్సున్న పనికిరాదు దాదాపు ఏనిమిది వేలమంది ఉంటారట. వాళ్ళను అర్ధరాత్రి సమయంలో నిద్రలేపి, ఫ్యాక్టరీ బస్సు ఎక్కిస్తే, సాయంకాలందాకా 'కాయకష్టం' చేసి ఇళ్ళచేర్తారట. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ గ్లాస్‌ఫ్యాక్టరీలో, మధ్యప్రదేశ్‌లోని మండసూర్ పలకల పెన్సిళ్ళ ఫ్యాక్టరీలో ఈ బాలకార్మికులు హృదయవిదారకమైన పరిస్థితుల్లో పని చేస్తున్నారట.

పంటాబలవంపట్లకోవచ్చినవయసుకొ రావిధారకపొరులు సుత్తిసమ్మెట పట్టుకొంటున్నారంటే, ఈ దేశం ఏమైపోతుంది? వాళ్ళ భవిష్యత్తేమిటి? వాళ్ళ బ్రతుకు ఏబాటలో నడుస్తుంది? ఊహించుకోనైనాలేము. ఈరోజు రైలుపెట్టెలు తుడిచి పొట్టనింపుకొంటున్న వెంకటేశ్వర్లు రేపు అంతకంటే గౌరవప్రదమైన పనిచేసి బతుకుగడపగలడని ఎట్లాఅనుకోగలం? వాళ్ళకు 'పసితనం' అన్నది ఎక్కడుంది? పసివయస్సులో బ్రతుకుభారం మోయాల్సిన పరిస్థితి ఏర్పడితే, వారిక ఏమిబ్రతుకు బ్రతకగలరు? ఏమి సుఖం అనుభవించగలరు? అందుకే ఈ దేశంలో చాలామంది పసిపిల్లలకు బాల్యంలేదు' అంటారు. లండన్ - బానిస వ్యతిరేక సంఘం (Anti Slavery Society) అనే సంస్థ ఒకటుంది. అది అంటుంది- Childhood is a term which does not apply to many Indian children today. They go from swaddling cloths stright into working gear!"

మేము - మీారు

(3 వ పేజీ కొరవ)

లేదు. అక్కడ ప్రతిరోజూ కొన్ని వందలమంది పడేపాట్లను గూర్చి నేను జూలై 22 తేది సంచికలో తెలియబరిచినాను. కానీ మన ప్రభుత్వాధికారులు ఇటువంటి విషయాలలో ఆసక్తి కనబరచరుగదా? కావలిలో మాదిరిగానే నెల్లూరులోను ఇతర ప్రాంతాలలోను రోటరీ వంటి స్వచ్ఛంద సేవాసంస్థలే ముందుకొచ్చి పెన్షనుదార్లకు తగువసతికల్పించి పుణ్యం కట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

కావలి పెన్షనుదార్లు వసతిగృహాన్ని సద్వినియోగపరచుకొనగలరని ఆశిస్తున్నాను. పెన్షనుదార్లుఒకసంఘంగాఏర్పడి కొద్దిపాటిచందాలువేసుకొని,వసతిగృహం ప్రతిరోజు శుభ్రపరచే ఏర్పాటు చేసుకోవడం, మంచినీళ్ళు పెట్టించుకోవడం చేస్తే బాగుంటుంది.

కావలి —కె. ఎన్. రంగస్వామి

ఎవడబ్బసొమ్మని?

స్టేట్‌బ్యాంకు వార్షికోత్సవంలో అప్పు సక్రమంగా చెల్లించిన ఒకరిద్దరికి సన్మానం చేశారు (డిసెంబరు 1) ఆ సన్మానంతోపాటు ఎంతమంది అప్పు చెల్లించకుండా ఎగగొట్టారన్న వివరాలు కూడా స్టేట్‌బ్యాంకు అధికారులు ఇచ్చివుంటే బాగుండేది. నా గుసంవత్సరాలకిందట ఇరవై సూత్రాల ఆర్థిక ప్రణాళిక కింద అప్పుఇచ్చి చెప్పలంగళ్ళు పెట్టించారు కొన్నాళ్ళకు అవి ఎటు పోయాయో పోయాయి.

అప్పుడు మళ్ళీ పాడిపశువులకు కేంద్రాలంటూ ఇచ్చారు, అవి ఎన్నాళ్ళు మునిగాయో చూద్దాం. ఎవడబ్బసొమ్మని అట్లా పంచిపెడుతున్నారు? తిరిగి రాబట్టుకోలేని విధంగా అప్పులివ్వడం ఎందుకు? ఎన్ని వేల కేసులు కోర్టుకెక్కాయి: ఆ వివరాలను ఎవరూ వెల్లడి చేయరెందుకు? ప్రజలడబ్బు ఇట్లా దుర్వినియోగం చేయడం మంచిదా?

నెల్లూరు —ఆర్. పి. రావు

పంచాంగం

ధనుర్మాసము

డిశంబరు 16 తేది నుండి జనవరి 13 తేది వరకు ధనుర్మాసము.

మూలకార్తె

16-12-1983 తేది ఉదయం 9-48 గంటలకు మూలకార్తె ప్రవేశం.

డిశంబరు తిథులు

10 శని షష్ఠి రా 12-27 గం. వ.
11 ఆది రా 2-37 గం. వ.
12 సోమ అష్టమి తె 4-38 గం. వ.
13 మంగళ నవమి ఉ 6-20 గం వ.
14 బుధ దశమి పూర్తి
15 గురు దశమి ఉ 7-43 గం. వ.
16 శుక్ర ఏకాదశి ఉ 8-50 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

జమీన్ రైతు చందా
సంవత్సరం పంపా రు. 40-00
అర్ధ సంవత్సరం రు. 20-00

శ్రద్ధాంజలి



జననం : 19-6-21 నిర్యాణం : 1-12-83

శ్రీ కట్టా వీరరాఘవరెడ్డిగారు

(చెర్మెన్, శ్రీరామ ప్రసన్న విశ్వేశ్వరస్వామి దేవస్థానం పోతేగుంట - రాపూరు తాలూకా)

1983 సంవత్సరం డిసెంబరు నెల 1 తేది మమ్ములను దుఃఖసాగరంలో ముంచి దివంగతులైనారు. వారి పవిత్రాత్మకు

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

శిలాప్రతిష్ఠ - 13-12-83 మంగళవారం
పెద్దకర్మ - 14-12-83 బుధవారం
పోతేగుంటలో వారి స్వగృహమున జరుగును

కట్టా పిచ్చమ్మ, కట్టా షల్లమ్మ (సతీమణులు)
కట్టా ఆదినారాయణరెడ్డి (సోదరుడు) కనకమ్మ
సోదరుని కుమారులు : కట్టా సుబ్బిరెడ్డి, గోపాల్ రెడ్డి, రామరాఘవరెడ్డి, బండి రమణారెడ్డి (అల్లుడు) మరియు కుటుంబసభ్యులు ఆప్తమిత్రులు.

కృష్ణ కుమారుడు కూడా హీరో!

ఎన్. టి. ఆర్. కుమారుడు బాల కృష్ణపై ఎన్నో ఆశలున్నాయి. తన తర్వాత తనంతటివానిగా అతన్ని తీర్చి దిద్దాలని ఆయన ఆశించారు. అందుకే ఆయన సినిమారంగంలో వున్నప్పుడు ఇతరనిర్మాతల చిత్రాల్లోకి పంపకుండా, తన చిత్రాల్లోనే నటింపచేశారు.

ఇప్పుడాయన ఈరంగాన్ని వదిలాక బాలకృష్ణ బయటి చిత్రాల్లో నటిస్తున్నారు. అతను నటించిన 'అన్నదమ్ముల అనుబంధం' చిత్రంలోని డిస్కో డ్యాన్సులో పేరు తెచ్చుకున్నారు. దాన్ని ఆధారంచేసుకొని సినిమావత్రికలు యువ్వతే బ్రహ్మరథం పట్టేస్తున్నాయి.

వరేవరి. కాంతారావు కుమార్తె రాజశ్రీ కొన్ని చిత్రాలలో నటించింది. నిర్మాత మాజీ కుమారుడు వాయుమూర్తి కూడా

కాలమ్
బ్రహ్మానందరావు

కొన్ని తెరమీద వెలిగారు. ఇప్పుడు మన తె. గునటులు కూడా తమ పుత్రుల్ని హీరోలు చేసేస్తున్నారు.

నటుడుగా అతను యింకా స్థిరపడక ముందే అలా ఊదరగొట్టడం అంత మంచిదికాదు.

ఎన్. టి. ఆర్ కుమారుడే కాదు. విజయనిర్మల కుమారుడు నరేష్. కృష్ణ కుమారుడు కూడా హీరో అవుతున్నారు. పద్మాలయవారు కృష్ణ కుమారుణ్ణి హీరోగా పెట్టి ఒక చిత్రాన్ని తీస్తారు.

పరిశ్రమలో ఉన్నవారు తమ సంతానాన్ని హీరోలను చేయటం సహజం.

ఈ అనవాయితీ హిందీ చిత్రరంగం నుంచి మనకు దిగుమతి అయినట్టుంది. బొంబాయిలో పాతబడిన హీరోలందరూ తమ సంతానాన్ని హీరోలుచేస్తున్నారు. కపూర్‌వంశం పరేవరి, పృథ్వీరాజ్ కపూర్ కుమారులుగా ఆనాడు రాజ్ కపూర్, షమ్మీకపూర్, శశికపూర్ హిందీ రంగంలో ప్రసిద్ధికెక్కారు. అట్లాగే ఇప్పుడు సునీల్‌దత్ కుమారుడు హీరో అయ్యారు; రాజేంద్రకుమార్ పుత్రుడు హీరో అయ్యారు; బాలరాజ్‌సహాని కుమారుడు హీరోఅయ్యాడు. ఇంకా అగావంటి నటుల పుత్రులు కూడా హీరోలయ్యారు. నిర్మాతల దర్శకుల సంతానం

ఆర్. వి. చెలంకు అభినందన

మద్రాసు తెలుగు నాటక అకాడమీ వారు సుప్రసిద్ధ రంగస్థల కళాకారులను అభినందించే కార్యక్రమాన్ని చేపట్టారు.

నవంబరు 26 తేదీ సాయంకాలం తెమ్స్‌పెర్‌పూరు సివాసి, నాటకరచయిత, నటుడు ప్రయోక్త అయిన ఆర్. వి. చెలంను శంకరదాస్ ఆడిటోరియంలో సన్మానించారు. పి. వి. రమణయ్యరాజా

—కొరవ 11 వ పేజీలో

ప్రశ్నలు-జవాబులు

ఎ. ఏడుకొండలు తమ్మినపట్నం

(i) మనదేశంలో ఇప్పుడు ఎక్కువ చిత్రాలను నిర్మిస్తున్న రాష్ట్రం ఏది?

—తెలుగులోనే ఎక్కువ నిర్మించబడు తున్నాయి.

(ii) కాలిఫోర్నియాకు చిత్రపరిశ్రమలోని ప్రాముఖ్యం ఏమిటి?

—కాలిఫోర్నియా దగ్గరే ప్రపంచ ఖ్యాతి చెందిన 'హాలీవుడ్' ఫిలిం కాంప్లెక్స్ వుంది.

బి. మాల్యాద్రిరావు వింజమూరు

(i) జయప్రద, జయసుధ అడ్రసులు చెప్తారా?

—జయప్రద, హిందీ పరారసభవీధి, మద్రాసు-17, జయసుధ, వీనస్ కాలనీ, మద్రాసు.18.

(ii) ఎన్. టి. ఆర్. ఇక తెరపై కనబడరా?

> **ప్రశ్నలు**
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి
>
> Kolanu BrambanandaRao
> 80 Doraiswami Gramani Street.
> Madras-600 0"6

—రాజకీయాల్లో మునిగితే అంతే!

బి. వి. ప్రసాద్ కందుకూరు

ఉపాధ బాధితులకు కృష్ణ లక్షల లక్షల విరాళం ఇవ్వడంలోని అంతర్యమేమిటో?

—ఒక మంచిపనిచేసినా, అందులో అంతర్యాలు వెదికితే ఎట్లా? పేదప్రతి వ్యక్తికోసం అన్నింటలు ఖర్చుచేయగలేనా మీ ఉద్దేశ్యం?

షేక్ ఫకీర్ కలిగిరి

'డార్లింగ్ డార్లింగ్' లో ముప్పెర్లు అడిగు 'నాకు ప్రక్కన బాయ్‌ఫ్రెండ్

—కొరవ 11 పేజీలో

గురువుకు తగిన శిష్యుడు కోడి రామకృష్ణ

కోడి రామకృష్ణ దర్శకత్వాన రవి కాల్ సినీక్రియేషన్స్ అనే నూతనసంస్థ వారి చిత్రాన్ని ప్రారంభించింది. నిర్మాత ఇక్కాల రామారావు.

అందరూ కొత్త నటీనటులతో రూపొందించబడే ఈ చిత్రానికి గణేశపాత్రో మాటలు. సి నా. రె. పాటలు. జె.వి. రాఘవులు సంగీతం సమకూరుస్తారు. నిర్మాణ నిర్వహణ: గాంధి, రాజు, బాబ్జీ.

విశాఖపట్టణానికి చెందిన రామచంద్రరావు హీరో పాత్రను ధరిస్తారు. శ్రీసుధ, అశ్విని నాయికలు.

ఈ చిత్రాన్ని గురించి కోడిరామకృష్ణ చెపూ. మూడుషెడ్యూల్స్‌లో షూటింగ్ జరిపి జనవరిలో పూర్తిచేస్తామన్నారు. "నటీనటులకు బాగా ఖర్చుదు ఇచ్చి నెమ్మదిగానే చిత్రాన్ని తీస్తామనని హడావుడిగాతీయను. నేనెప్పుడూ ఒకచిత్రాన్ని పూర్తిచేసిన తర్వాతనే మరొక చిత్రాన్ని ప్రారంభిస్తామగాని రెండూ ఒకేసార తీయటం జరగదు; కొన్ని పరిస్థితుల్లో గూడ గారి నెంబరు 1, ముక్కుపుడక ఒకేసారి తీయాల్సివచ్చింది. ఆ పొరపాటు మళ్ళీ చేయను" అన్నారు. రామకృష్ణ చిత్రాలు జూలై నెంలో లలిత కళాంజలివారి 'ఎన్.టి.వో' ప్రారంభ

—కొరవ 11 పేజీలో

ఇదీ నేటి భారతం!


ఈ 'ఇండియా దటీజ్ భారత్' లో ఏమి జరుగుతుందో యథాతథంగా కళ్ళ ముందు ఉంచే డాక్యుమెంటరీ చిత్రం 'ఎన్ ఇండియన్ స్టోరీ' (An Indian Story). 'వ్యథార్త జీవిత యథార్థ గాథలు' ఈ చిత్రానికి కథావస్తువు. ఈ స్వతంత్ర భారతదేశంలో పౌరహక్కులకు ఏ గతి పట్టింది. అవి ఏలినవారి బూట్లకాళ్ళ కిందపడి ఎట్లా నలిగిపోతుంది ఇందులో చూస్తాము.


1980లో బీహార్ రాష్ట్రంలోని భగల్పూర్‌లో పోలీసుల విచారణలో ఉన్న 33 మంది ఖైదీల కళ్ళు పొడిచిన సంఘటన. రఘునాథపూర్‌లో బుద్ధ గయలో మహాస్వాముల మఠాధికారుల అక్రమాలకు గురైనపేదప్రజలు, అత్యాచారాలకు గురైన అభాగినులు జరిపిన పోరాటాలు. ఆ పోరాటాలను అణగద్రొక్కడానికి, పౌరహక్కుల గొంతు నులమడానికి ప్రభుత్వం చేసిన కుటిల ప్రయత్నాలు. ఇవన్నీ వాస్తవంగా, సాక్ష్యాధారాలతో చిత్రిస్తుంది డాక్యుమెంటరీ. ఇది కేవలం డాక్యుమెంటరీయే కాదు; ఒక చారిత్రక చిత్రంకూడా. స్వతంత్ర భారతదేశంలో పౌరహక్కులను కాలరాచే ప్రయత్నాన్ని, పోలీసుల దౌష్ట్యాలను, ప్రభుత్వదమననీతిని చరిత్రకెక్కించిన సంఘటనలివి. ఆ సంఘటనలకు తెరకు ఎక్కించిన చిత్రం ఇది.

> 'ఎన్ ఇండియన్ స్టోరీ'

58 నిముషాల ఈ డాక్యుమెంటరీని తపన్‌బోస్, సుహాసినీమూలే నిర్మించారు. చిత్రం అంతా ఇంటర్‌వ్యూలతో నడుస్తుంది. ఐనా ఎంతో అసహజంగాను కాదు. ఆలోచనాప్రేరకంగానూ ఉంది. భగల్పూర్ సంఘటనలో అంధులైన

—కొరవ 10 వ పేజీలో





దేశమంతటా ప్రఖ్యాతి గాంచినవి
ప్రతి ఇంటా ఉండదగినవి

ప్రెస్టీజ్
ప్రెజర్ కుక్కర్లు

సేల్స్ అండ్ సర్వీస్:

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు.
ఫోన్: 4212

బాడుగకు
బిల్డింగు
కావలెను
C/o. గుప్తా ఏజన్సీస్
ట్రంకురోడ్డు– నెల్లూరు.
ఫోన్ 3421 & 4553

సుప్రసిద్ధ
EXIDE
బ్యాటరీలు
చిరకాలముగా అందించుచున్న
గుప్తా ఏజన్సీస్
ట్రంకురోడ్డు–నెల్లూరు
ఫోన్స్ : 3421 4553

బైగాక్సు కాపీలు–రేమాండ్స్‌వారి
లెగ్‌వేర్ ప్యాంట్లు మరియు జీన్స్,
ఫర్నిషింగ్ క్లాత్ - రైస్‌మిల్
రంపుకు రోల్స్ - నేలపై పరిచే
లినోలియం.

కోవూరు డి. ము. కోర్టులో
I. A. No. 1752 of 83
O. S. No. 363 of 83

1. అద్దూరు వెంకటరమణయ్య వగైరా
–పిటీషనర్లు/వాదులు

1 Anthra Pradesh Covt. Represented by Dt. Collector, Nellore వగైరా
–రెస్పాండెంట్లు/ప్రతివాది

జనరల్ నోటీసు

పిటిషనర్లు ఈ నెంబరున దావాను రెప్రజెంటేటివ్ కెపాసిటీలో శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి నగర్ కోవూరు కాలనీవారి అందరి తరపున నడుపుటకు పర్మిషన్ ఇప్పించమని పిటిషన్ పెట్టినందున యెవరికైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదా అగు 28-12-83 తేది పగలు 11 గంటలకు తెల్పుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

–బి. వి. రఘురామిరెడ్డి,
పిటిషనరు అడ్వకేటు

కోవూరు డి ము. కోర్టులో
Os No. 231/81

లేబూరు రామచంద్రారెడ్డి వాది
Vs
2. దేవరాయపల్లి పుల్లమ్మ వగైరా
ప్రతివాదులు
4. తలమంచి రమణమ్మ
అనువారికి

వాది యీ నెంబరున మీపైన దావా వేసినందున మీ ఆక్షేపణలు వాయిదా అగు తే 22-12-83 ది పగలు 11 గం|| పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

–బి. వి. రమణారెడ్డి,
వాది, అడ్వకేటు

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రు. 40–00
అర్ధ సంవత్సరం రు 20–00

దురాక్రమణల తొలగింపా– లేక ఇది కక్ష సాధింపా?

ఇదీ సింహపురి
(4 వ పేజీ తరువాయి)

ఆ దురాక్రమణలు అదే ప్రాంతాలలో అట్లాగే అవతరించాయి: అనాటినుంచి యధేచ్ఛగా సాగిపోతున్నాయి. వాటితో పాటు మరికొన్ని బంకులుకూడా తయారై టౌనులో ఎక్కడబట్టినా దురాక్రమణలే అయిపోయాయి. ఐనా పట్టించుకున్న వాడుదేలేకపోయాడు. మన మునిసిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అనే ఒకశాఖ వుందనే అనుకొంటాము. ఐతే అది నిద్రలో వుందో మేల్కొనివుందో తెలియదు. మునిసిపాలిటీకి చెందిన స్థలంలో అంగళ్లు పెనుకొని నిరాఘాటంగా వ్యాపారం సాగిస్తుంటే ఈ టౌన్ ప్లానింగ్ వారు ఏమి చేస్తున్నట్లు? ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడు హఠాత్తుగా అంగళ్ళమీద దాడిచేసి, దురాక్రమణలంటూ వాట్ని తొలగిస్తున్నారే: టౌన్‌ప్లానింగ్‌వారికి ఇన్నాళ్లా తెలియదా అవి దురాక్రమణలని? తెలిస్తే ఎందుకు అనుమతిచ్చారు: ఎందుకు చూసీ చూడనట్లుండిపోయారు? ఆ అంగళ్లు మునిసిపల్ స్థలాలను దురాక్రమించుకున్నారంటే, అందులో అధికారులతప్పు లేదా? టౌన్‌ప్లానింగ్‌వారు కరుగ్గావుంటే ఎట్లా సాగుతాయి దురాక్రమణలు.

ఈ దురాక్రమణలన్నవి మొండికెలం దితో సమానం. ఒకవైపు నరుకుతుంటే, మరొకవైపు ప్రాణంవస్తూవుంటుంది పీటికి! ఇప్పుడుతొలగించారుకదా: మళ్ళీ ఏ ఐదు నెలంలో ఆరునెలంలో ఇవియధాప్రకారం అవతరిస్తాయి. అప్పుడు అధికారులు పైగ్గావుండిపోతారు. తర్వాత ఎప్పుడో ఏ ఆరేళ్ళకో ఏడేళ్లకో మళ్ళీ ఒక అధికారి కన్నుతెరిచి మరొకయుద్ధం ప్రకటిస్తారు. అంతటితో పోతాయి. మళ్ళీ నాలుగురోజులాగి వస్తాయి: మళ్ళీ పోతాయి.... మళ్ళీవస్తాయి.... ఇదీ జరగబోయేది.

దర్గామిట్ట సబ్‌జైలువద్ద వున్న అంగళ్ళను ఇదివరం హెచ్. కె. బాబు కలెక్టరుగా వున్నప్పుడు ఎత్తిపారేయించారు. మేము అప్పుడే రాశాము- అవి మళ్ళీ యధారూపంలో ఏర్పడ్తాయి అని. అట్లాగే జరిగింది. పడకొట్టుకోవడం, మళ్ళీకట్టుకోవడం అదృ. శ్రమ. అంత తప్ప ఈ 'యుద్ధం' వల్ల శాశ్వత పరిణామేమీ వుండదంలేదు.

ఇప్పుడు ఎత్తివేసిన అంగడి, లేదా పడగొట్టించినగోడ మళ్ళీ పెట్టడమో కట్టడమో జరిగితే ఆ ప్రాంతానికి చెందిన టౌన్ ప్లానింగ్ వార్ని బాధ్యులచేసి వార్ని శిక్షిస్తేగానీ ఈ దురాక్రమణలకు శాశ్వత పరిష్కారంఉండదు, దురాక్రమణలన్నవి మునిసిపాలిటీకి నష్టదాయకమైనా, మునిసిపల్ ఉద్యోగులకు లాభదాయకమైనంత కాలం అవి పోవు.

ఇందులో మరొక విషయంకూడా చూడాలి. అవి దురాక్రమణలేకానీండి, ఎన్నోఏళ్ళుగా అంగళ్ళు బంకులు పెట్టుకొని పొటపోసుకుంటున్నవార్ని ఇప్పుడు ఉన్నట్టుండి లేవనెత్తితే వాళ్ళ బతుకుతెరువు ఏమికావాలి? ముఖ్యంగా టీబంకులు. చిన్నచిన్న కిళ్ళీబంకులవాళ్ళు ఈ దాడికి గురిఅయ్యారు. అటువంటివారికి మన మునిసిపాలిటీ ఎక్కడైనా స్థలం చూపడమో లేక షాపింగ్ కాంప్లెక్స్ వంటివి కట్టించి బాడుగకివ్వడమో చేస్తే బాగుంటుంది కదా! మునిసిపల్ కౌన్సిల్ ఆలోచించాలి.

దురాక్రమణల తొలగింపు మంచిదే, అవసరమే. ఐతే అది విచక్షణతో జరగాలి ట్రాఫిక్‌కు అంతరాయంగావున్న దురాక్రమణలను- అవి ఎంత పెద్దవైనా సరే- నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. కానీ ట్రాఫిక్‌కు ఎటువంటి ఆటంకమూ లేకుండా, ఎక్కడో మారుమూల చూరు క్రింద చిన్న అంగడో, బంకో పెట్టుకొని పొట్ట పోసుకుంటున్న పేదలనుకూడా తరిమిగొట్టడం ఏమి న్యాయం? అందువల్ల ఎవరికి లాభం?

ఈ దురాక్రమణంపై సాగుతున్న యుద్ధంలోఎక్కువగా నష్టపోయింది అటువంటి చిన్నచిన్న బంకులవాళ్ళు అంగళ్ళవాళ్ళే! కొన్ని సంవత్సరాలుగా ఎవరికీ అంతరాయం అభ్యంతరం లేనిచోట అంగడి పెట్టుకొని కాలక్షేపం చేస్తున్న వార్ని ఇప్పుడు ఉన్నట్టుండి లేవదరిమితే వాళ్ళు ఎట్లా బతకాలి?

టౌనులో ఇది పెద్ద అలజడిగా తయారైంది. అధికారులు విచక్షణారహితంగా ఏదో కక్షకట్టినట్లు బంకులు లేవనెత్తుతున్నారని. పేదల నోరుకొడ్తున్నారని టౌనులో గగ్గోలుగావుంది.

పేదవాళ్ళ బతుకుతెరువు పోగొట్టడం మంచిదికాదు. నిన్న ప్రధాని ఇందిరాగాంధీ ఒకమాట అన్నట్టు పత్రికలలో వచ్చింది-నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలనేపేరుతో ఉన్నవాట్ని పడగొట్టడం మంచిదికాదు. వాట్ని యధాప్రకారం కొనసాగనివ్వండి-అన్నదామె. అంతే, దురాక్రమణలను ప్రోత్సహించమని కాదుకానీ పేదల నోరుకొట్టవద్దని. మన అధికారులకు గుడ్డెద్దు చేలో బడ్డ సామెతగా పడగొట్టడమే పనిగావుంది. దీనివల్ల ప్రజలలో అలజడి ఆందోళన చెలరేగుతున్నాయి: అది మంచిదికాదు. నిన్న సంతపేట ప్రాంతంలో ఎక్కడో మారుమూల దోసెలుపోసుకొని బ్రతుకుతున్న ఒక పేదరాలిమీద దాడిచేశారట: పొయ్యిగియ్యి లేవనెత్తారట. అందువల్ల లాభం ఎవరికి? అటువంటి తొలగింపుల వల్ల ఒకరికి కష్టంకలగడంతప్ప టౌన్‌కు ప్రయోజనమేమీలేదు. వాటి జోలికి పోకుండావుంటే మంచిది!

ఇదీ నేటిభారతం
(9 వ పేజీ తరువాయి)

ఖైదీలతో. రఘునాథపూర్‌లో భూస్వాముల దౌష్ట్యాలకు, బుద్ధగయలో అత్యాచారాలకు గురైన పేద ప్రజలతో ఇంటర్వ్యూలు జరిపారు. అవి ఎంతో వాస్తవంగా ఉన్నాయి. కేవలం ఈ యథార్థ సంఘటనలేకాక. వాటికి దారితీసిన పరిస్థితుల్ని బీహార్‌పీడిత ప్రజల దుర్భర సామాజిక జీవితాలనుకూడా ఈ చిత్రం చూపుతుంది. మధ్యమధ్య ఈ ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ చట్టం వగైరాలు పౌరహక్కులపై జరుపుతున్న దాడి, రాజ్యాంగాన్ని అందులో పేర్కొన్న ప్రాథమిక హక్కులను భంగపరుస్తున్న విధానాలపై మేధావుల అభిప్రాయాలను కూడా ఈ చిత్రం వినిపింపజేస్తుంది.

ఇట్లాంటి రాజకీయచిత్రాలను నిర్మించడం ఈ దేశంలో అంత సులభమేమీకాదు. ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకగలదు. సెన్సార్ అనుమతి ఇవ్వకపోవడంవంటి బాధలెన్నో ఎదుర్కోవలసివస్తుంది. ఈచిత్రానికికూడా సెన్సార్‌సర్టిఫికేట్ నిరాకరించడంతో ఇది బొంబాయిహైకోర్టుతీర్పుతో విడుదల చేయాల్సివచ్చింది. నత్యజిత్‌రే అన్నట్లు ఇది చాలా ధైర్యంగా, నిజాయితీతో మేధావంతతతో నిర్మించిన చిత్రం.

ఇందులో దర్శకుడు తానుగా ఏమంత చెప్పడు. అనాటి జరుగుతున్న సంఘటనలను నిజాయితీతో మనముందు పెడతాడంతే. ఐతే ఆ సంఘటనలే తమంతటతామే వ్యాఖ్యానం చేసుకొంటాయి. దాదాపు మూడేళ్ళక్రిందట 'ప్రిజనర్స్ ఆఫ్ కాన్షన్స్' (Prisoners of Conscience) అనే డాక్యుమెంటరీ వచ్చింది. ఇదే ఇతివృత్తంతో. అనంత్ పట్వర్ధన్ అనే యువకుడు నిర్మించాడు. ఈ దేశంలోని రాజకీయ ఖైదీలు, ఎటువంటి విచారణ లేకుండా జైళ్ళలో మగ్గుతున్న డెటిన్యూలకు సంబంధించిన డాక్యుమెంటరీ అది. వాస్తవాన్ని వాస్తవంగా చూపడమేగాదు; ప్రేక్షకులలో ఆలోచనలు రేకెత్తించి చైతన్యవంతుల్ని చేస్తుందా చిత్రం.

ఈ 'ఎన్ ఇండియన్ స్టోరీ' కూడా అటువంటి చైతన్యవంతమైన చిత్రం. ఇది పాలకవర్గదౌష్ట్యాలను పీడితప్రజ- దైన్యాన్నే కాదు; అణగదొక్కబడిన ప్రజలతిరుగుబాటును పోరాటపటిమను కూడా చూపుతుంది. అందువల్లనే ఈ చిత్రం జారిపామర భూతిని కాక. ఈ వ్యవస్థపై ప్రభుత్వదమన నీతిపై ఏవగింపు కల్గిస్తుంది.

మన నగటు సినిమాలం లక్ష్యం ప్రజల్ని జోకొట్టి మైమరపించి నిద్రపుచ్చడం అయితే, ఇటువంటి చిత్రాల గమ్యం ప్రేక్షకుల్ని తట్టి నిద్రలేపడం, ఆలోచింప చేయడం చైతన్యవంతుల్ని చేయడం, పౌరహక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో ఈ చిత్రం కూడా ఒక భాగం, వెయ్యి ఉపన్యాసాలు. పదివేల వ్యాసాలు చేయలేని పని ఈ ఒక్కచిత్రం చేస్తుంది. అందుచేత దీన్నింకా విస్తృతంగా ప్రదర్శించడం అవసరం.

—గోపి

శాహజీ
(2 పేజీ తరువాయి)

ప్రచురించారు. రసికరంజని సభలో ప్రదర్శించడమూ జరిగిందిఅని శ్రీవి.ఎ.కె. రంగారావుగారన్నారు. ఈ విషయాన్ని ఎవరుకాదన్నారు. 80 ఏండ్లక్రింద కామ. 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' గ్రంథకర సుబ్బరామదీక్షితర్ శంకర పల్లకిసేవా ప్రబంధాన్ని 1898 లోనే ప్రచురించారు. ఆతర్వాత ఆ ప్రతులే దుర్లభమైనాయి. 1958 లో మద్రాసు ఆకాశవాణివారు శంకరపల్లకిసేవా ప్రబంధాన్ని ప్రసారంచేయాలనే ఉద్దేశ్యంతో దాని నిర్వహణ భారాన్ని ఆచార్య సాంబమూర్తిగారి కప్పగించారు తేదియోవారే తాళపత్ర ప్రతిని సరస్వతీమహల్ గ్రంథాలయంనుంచి తెప్పించి సాంబమూర్తిగారికిచ్చారు. ఆ ప్రతిలో విష్ణుపల్లకిసేవా ప్రబంధాన్నిగూడ అప్పుడు చూచారువారు. వారే ఇలా అన్నారు: It was only then that I came to know that Shahaji Maharaja had written another Opera entitled Vishnu Pallaki Seva Prabandham, Compared to the Sankara Pallaki Seva Prabandham this work is even higher in grandeur and style." ఈరెండు సంగీతప్రబంధాల్లో శంకరపల్లకి సేవా ప్రబంధానికిమాత్రమే సాంబమూర్తిగారు స్వరాలను కూర్చారు. రెండవదానిని కేవలం సాహిత్యపరంగా పరిష్కరింపజేసి కేంద్ర సంగీత నాటక అకాడమీవారి ఆర్థికసహాయంతో ప్రచురించారు.

ఆకార్య సాంబమూర్తిగారు సరస్వతీమహల్‌కు ఈ సంగీత ప్రబంధాల పరిష్కరణ నిమిత్తంగాగాని, శాహజీ కీర్తనలు పరిశీలించాలనే వుద్దేశ్యంతోగాని ఎప్పుడూ వెళ్ళలేదు. వాటిని పరిశీలించనూలేదు. వారే ఇలా అన్నారు. "South India can justly boast of royal musicologists, royal musicians and royal composers Amongst them all Shabaji occupies an honoured place. His Sankara Pallaki Seva Prabandham and Vishnu Pallaki Seva Prabandham are splendid works He has also composed padas, When the many works of Shahaji lying in the Saraswati Mahal Library in Tanjore are published, the musical world will have an opportunity of assessing the greatness of this Ruler in the realm of music and letters." అభినవ భోజ బిరుదాంకితుడైన శాహజీ రచించిన మరో రెండు ప్రబంధనాటకాలు - 'పంచరత్న ప్రబంధము', 'త్యాగరాజ వినోద చిత్ర ప్రబంధం'కూడ ఉత్తమసాహిత్య సంగీత సంపదలతో కూడినవే. ఆ రాజకవి కీర్తనలతోబాటు ఈ రెండు భాగవతమేళ నాటకాలు కూడవెలుగులోకిరావలసివుంది.

శంకర, విష్ణు పల్లకీ సేవాప్రబంధాలకు తెలుగులో టీక వ్రాసిన ప్రొఫెసర్ చలపతేశ్వరరావుగారి మాటలను ఉదహరిస్తూ ఈ చర్చను విరమిస్తాను. "త్యాగరాజస్వామి రచించిన ప్రహ్లాద భక్త విజయ, నౌకా చరిత్ర రచనలకు శాహజీ వ్రాసిన పల్లకిసేవ మార్గదర్శకమై యుండవచ్చును" అని.

"జయతి తే సుగృహీనో రససిద్ధాః కవీశ్వరాః"

దేవరాయ ఏజెన్సీస్
పొగతోట నెల్లూరు
ఫోన్ 4343
రాశి
సిమెంట్
ఉత్తమమే విక్రయించుసంస్థ

WITH EXCISE REDUCTION PRICES
FANTASTIC OFFSEASON DISCOUNT
ALLWYN REFRIGERATORS
WITH HITACHI Compressors
7 YEARS WARRANTY
TABLE TOP FREE
REDDY & REDDY TRUNK ROAD, NELLORE, Phone: 3666

మిరప

(4వ పేజీ కొరవ)

మొక్కలు చేర వేస్తుంది. ఈ పురుగుల బెడద సాధారణంగా నవంబరులో ప్రారంభమై జనవరిలో తీవ్రమౌతుంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో దీని తీవ్రత క్రమంగా తగ్గుతుంది.

డీమిథైల్ డెమిటాన్ (మెటాసిస్టాక్స్) 25 శాతం 2 మి.లీ. ఒక లీటరు నీటిలో గాని, మోనోక్రోటోఫాస్ (నువాక్రాన్) 40 శాతం 2 1/2 మి.లీ. ఒక లీటరు నీళ్ళలో గాని.

మిథైల్ డెమిటాన్ (మెటాసిస్టాక్స్ 50) శాతం ఒక మి.లీ. ఒక లీటరు నీటితో గాని

నువాక్రాన్ 40 శాతం 1 1/2 మి.లీ. ప్లస్ డైక్లోరోవాస్ (నువాన్) 80 శాతం 1 మి.లీ. ఒక లీటరు నీళ్ళలో కలిపి 10-15 రోజులకొకసారి పిచికారి చేయాలి. హెక్టారుకు 500-750 లీటర్ల మందు నీటిని పిచికారి చేయాలి.

మెటాసిస్టాక్స్ మందును మొక్కలు పూతకు వచ్చినప్పుడు ఎక్కువ మోతాదులో వాడటంవల్ల పూత రాలిపోయి దిగుబడి తగ్గిపోతుంది. కాబట్టి పూత సమయంలో యీ మందును వాడటం మంచిది కాదు. డి. డి. టి. వాడకూడదు. పేను ఉధృతంగా పెరిగి దిగుబడి తగ్గిపోయే అవకాశం ఎక్కువవుతుంది.

మిరపనల్లి
(మైట్)

ఇవి చాలా చిన్న పురుగులు. రెక్కలుండవు. ఇవి తెలుపు రంగులో వుంటాయి. వీన్నే మైట్ మైట్స్ అంటారు. ఈ పురుగులు ఆకు అడుగున గుంపులుగా చేరి రసాన్ని పీలుస్తాయి. ఆకులు దోనెలాగ వెనక్కు ముడుచుకుపోతాయి. దీన్నే పెనుకముడత అంటారు. దీని వల్ల ఆకులు సన్నగా పొడుగ్గా మారి పొడవైన కాడలు కలిగివుంటాయి. పూత దశలో ఎక్కువగా కనిపిస్తుంది. పూత రాలిపోయి విపరీతంగా దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు ప్రానకస్ (కెల్తేన్) 35 శాతం 2 మి.లీ. ఒక లీటరు నీటితో గాని మోనోక్రోటోఫాస్ (నువాక్రాన్) 40 శాతం 1 1/2 మి.లీ. గాని, డైక్లోరోవాస్ (నువాన్) 85 శాతం 1 మి.లీ. గాని, డైమిథోయేట్ (రోగార్) 30 శాతం 2 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఏ పురుగులు లేకుండా మైట్స్ మాత్రం ఉన్నప్పుడు డైకోఫాల్ (కెల్తేన్) మందును 5 మి.లీ. ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేస్తే పురుగును నివారించవచ్చు.

కాయ తొలుచు పురుగు

ఈ పురుగులు పైరు తొలిదశలో ఆకులు తింటాయి. కాయలు వేసినప్పుడు గొంగళి పురుగులు కాయలను తొలిచి లోపల గింజలను గుజ్జును తింటాయి. పచ్చదనకాయలు రంగుమారి రాలిపోతాయి. ముదురు కాయలు తొలచినట్లయితే ఎండి ఎండిన వెంటనే తెల్లబడతాయి. ఈ గొంగళి పురుగులు సామాన్యంగా రాత్రులందు చురుకుగా సంచరించి ఎక్కువ నష్టాన్ని కలగజేస్తాయి. పురుగు మిరపపైరు పూతకు వచ్చినదశలో ఉధృతమవుతాయి.

దీని నివారణకు మోనోక్రోటోఫాస్ (నువాక్రాన్) 40 శాతం మందును 2 మి.లీ. మందుగాని, క్వినల్‌ఫాస్ (ఎకాలక్స్) 25 శాతం 4 మి.లీ. గాని ఎండోసల్ఫాన్ (థయోడాన్) 2 మి.లీ. గాని కార్బరిల్ (సెవిన్) 5 శాతంనీటిలో కరిగే పొడిమందును 3 గ్రాములు ఒక లీటరు నీళ్ళలో కలిపి హెక్టారుకు 750 లీటర్ల నీళ్ళమందు 10-15 రోజులకొకసారి పిచికారి చేయడంవల్ల యీ పురుగును అరికట్టవచ్చు.

తెగుళ్ల నివారణ

కాయకుళ్ళు - మొక్క ఎండుతెగులు

అక్టోబరు - నవంబరులలో మొదలు పెట్టి పంట చివరి దశవరకు కనిపిస్తుంది. ఎండు కాయలమీద నల్లటిమచ్చలు ఏర్పడతాయి. తెగులు ఎక్కువగా సోకిన కుళ్ళి రాలిపోతాయి.

దీని నివారణకు పైమీద తెగులు కనిపించిన వెంటనే కేప్టాన్ మందును 2 గ్రాములుగాని, డైథేన్ ఎం - 2 గ్రా. గాని ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలి. హెక్టారుకు పంటనుబట్టి 500-750 లీటర్ల మందు నీరు పడుతుంది. తెగులు తీవ్రతనుబట్టి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.

బాక్టీరియా

ఆకుమచ్చతెగులు: ఆకులమీద మొదట నీటి మచ్చలుగా ఏర్పడి తర్వాత గోధుమ రంగుగా మారుతుంది. ఇవి క్రమంగా పెద్దవై మచ్చలు నల్లటి మచ్చలుగా మారతాయి. ఈ తెగులు తర్వాత ఆకుల తొడిమలకు కొమ్మలకు వ్యాపిస్తుంది. తెగులు వచ్చిన ఆకులు పండుబారి రాలిపోతాయి. ఒక్కొక్కసారి పచ్చి కాయలకు తెగులు సోకి కుళ్ళిపోతాయి.

దీని నివారణకు ఆగస్టు మొదటి వారం నుండి డిసెంబరు ఆఖరు వరకు ఒక లీటరు నీళ్ళకు అగ్రిమైసిన్ - 100, 200 మి.గ్రా. 3 గ్రాముల బైటాక్స్ చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో మూడు నాలుగు సార్లు పిచికారి చేయాలి.

బూడిద తెగులు:

ఇది చలి కాలంలో డిసెంబరు నుంచి ఫిబ్రవరి వరకు ఆశిస్తుంది. బూడిదవంటి పదార్థంతో కూడిన మచ్చలు ఆకుల అడుగున కనిపించి తర్వాత క్రమంగా పైభాగాలకూడా వ్యాపిస్తాయి దీనివల్ల ఆకులు పండుబారి వాడిపోవడమేగాక, పూతకూడా పిందెకట్టదు. కాబట్టి దిగుబడి తగ్గిపోతుంది

దీని నివారణకు ఒక లీటరు నీటిలో కెరాథేన్ - ఒక మిల్లీలీటరు లేక గంధకం నీటిలో కరుగు పొడి 3 గ్రాములు కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుమూడు సార్లు పిచికారి చేయాలి.

సర్కోస్పోరా
మచ్చతెగులు:

ఆకులమీద ముదురు బూడిద రంగులో గుండ్రంగా వుంటుంది. ఈ మచ్చల మధ్యలో తెల్లని చుక్కలు కలిగి వుంటాయి. అవి యెక్కువగా ఒకదానితో ఒకటి కలిసి పెద్ద మచ్చలుగా మారతాయి దీనివల్ల ఆకులు ఎక్కువగా రాలిపోతాయి. ఈ తెగులు అక్టోబరు-నవంబరులలో ఆరంభమై ఫిబ్రవరి వరకు కనిపిస్తాయి. ఈ రోగం త్వరగా వ్యాప్తి చెందుతుంది. అందువల్ల బయట కనిపించిన వెంటనే నివారణ చర్యలు తీసుకోవడం అవసరం.

దీని నివారణకు ఒక లీటరు నీళ్ళకు బైటాక్స్ - 45 పొడి మందును 3 గ్రాములుగాని, డైథేన్ పొడి మందు 2 గ్రాములు గాని అవసరాన్నిబట్టి 15 రోజులలో రెండుసార్లు పిచికారి చేయాలి

వెర్రితెగుళ్ళు

ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు వివిధాకారాల్లో వుండి చిన్నవిగా తయారై ముడతలుబడి సన్నగా మారతాయి. ఈ తెగులు సోకిన తర్వాత కాయలు చిన్నవి. పురుగుల ద్వారా ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. పేనుబంక పురుగుద్వారా వ్యాపి చెందుతుంది. ఈ తెగులు డిసెంబరు, జనవరి నెల్లలో ఎక్కువగా వస్తుంది. పేనుబంక పురుగును అరికట్టితే ఈ తెగులు తగ్గుతుంది.

సినిమా

(2వ పేజీ కొరవ)

నూతన వస్త్రాలతో సత్కరించారు. గుమ్మడి వెంకటేశ్వరరావు, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు.

గుమ్మడి మాట్లాడుతూ ఆర్. వి. చెలంను తాను ముప్ఫయి సంవత్సరాలుగా ఎరిగివున్నానని. రెడ్డిపార్టు సెక్షెడ్ పూర్తి చేసి ఆయన్ని కలుసుకున్నానని అన్నారు. నటుడుగా ఆయన్ని చూసిన తర్వాత 'జీవితరంగం' చిత్రాన్ని తీయబోయేటప్పుడు, తను ధరించిన పాత్రకు చెలం అయితే బాగా సరిపోతారని ఆయన్ని బుక్ చేయమని నిర్మాతలకూ చెప్పానని. కాని కొన్నికారణాలవల్ల తానే నటించవలసివచ్చిందని అన్నారు.

మిక్కిలినేనికూడా చెలంను అభినందించారు.

చెలం సన్మానానికి సమాధానమిస్తూ, నటుడిగా మూడై సంవత్సరాలు పూర్తిచేసుకున్నానని మరో ముప్ఫయిసంవత్సరాలయినా స్టేజిపై నటించగలననే నమ్మకం వుందని అన్నారు తన సమాజంలో తన కుటుంబసభ్యులే నటిస్తున్నారనికూడా ఆయన చెప్పారు.

సన్మానానికిముందు ఆర్. వి. చెలం తనబృందంతో "సహోదరి" నాటకాన్ని రసవత్తరంగా ప్రదర్శించారు. చెలం నటన మహోన్నతస్థాయిలో ఉంది. ఆయన పెద్దకుమార్తె నటన కూడా బాగుంది ఈ నాటకంకోసం ఆమె కలకత్తానుంచి ప్రత్యేకంగా వచ్చింది.

ఇంతకీ ఈ ఆర్.వి. చెలం ఎవరో తెసా. రావికొండలరావు అన్నగారు.

కోడి రామకృష్ణ

(8 పేజీ కొరవ)

మవుతుంది మంజులా క్రియేషన్స్‌వారి 'అదిగో అల్లదిగో' ప్రారంభమయింది. చంద్రమోహన్ సుహాసిని, గుమ్మడి, పి. ఎల్. నారాయణ తదితరులున్నారు. జయసుధ ఒక గెస్ట్ పాత్ర చేస్తుంది. జనవరిలో అక్కినేని నాగేశ్వరరావు గారితో మహిజావారి చిత్రం ప్రారంభమవుతుంది ఇదిగాక ఇంకా ఎస్ గోపాలరెడ్డి చిత్రం ఒకటి ఉంది.

మొత్తానికి రామకృష్ణ దాసరిలాగానే నిద్రాహారాలు లేకుండా పని చేస్తున్నారు గురువుకు తగిన శిష్యుడని పించుకొంటున్నారు.

ప్రశ్నలు

(8వ పేజీ కొరవ)

లేకుంటే మూసి రాయి' అంటుంది. ఇలు వంటి మాట అనిపించడానికి దర్శకుడికి మనసెట్లా ఒప్పిందండీ?

—దాగ్గురాజా విజయానికి కారణం అలాంటి డైలాగులే! అవి వినేందుకే ఉమెన్ ప్రేక్షకులు ఎగబడుతున్నారు.

ఎస్‌.సి. హెచ్. సీతా		ఉదయగిరి

(i) ఎన్.టి.ఆర్. కుమారుడు బాలకృష్ణ ఒకచిత్రం మొదటిషాట్‌లో 'తండ్రీ! ... శిర్వదించు; విజయం ప్రసాదించు' అంటాడు. తండ్రినేనా ప్రార్థించేది; మరి ఎల్లినో?

—తండ్రికూడా దైవస్వరూపుడేకదా! అయినా యిప్పటినుండే ఆ యింటి భజన చేయటం మంచిది కాదు!

(ii) 'ఐహామతిపై తిరిగి విర్దయం ఎదిరర్‌కే. దీనిపై ఉత్తరప్రత్యుత్తరాలకు అవకాశములేదు' అని ప్రకటిస్తే, ఐహామతి ఎగగొట్టకమని అర్థమా?

—అట్లా ఎందుకనుకోవాలి? పోటీలో పాల్గొనే ప్రతివారకుడూ ఒక్కో ప్రశ్న వేస్తే ఎడిటరకు జాబులిచ్చేటిరికే వుండదు.

పి. జగన్మోహన్		నెల్లూరు

(i) దాసరినారాయణరావు తన సొంత బ్యానర్‌పై 1985 జనవరి 14 తేదీన కృష్ణతో 'సాహసమే నా ఊపిరి' అనే చిత్రం నిర్మిస్తారట. నిజమేనా?

—1985 నాటికి పరిస్థితులెట్లా వుంటాయో!

(ii) 'జరగుతున్నది రామావతారం; రానున్నది కృష్ణావతారం ఇది చరిత్ర నిజం'. అని పద్మాలయా స్టూడియో ప్రారంభోత్సవ సందర్భంలో కృష్ణ అభిమానులు ఒక కరపత్రం పంచిపెట్టారట. దీనిపై మీ అభిప్రాయం?

—అభిమానులు ఏమైనాచేయగలరు! ఆ కరపత్రాలచూసి మరో హీరో, డేరింగ్ హీరో వంతోషించవచ్చుకాని ప్రజలు ఏమనుకుంటారు?

(iii) తుపాను బాధితులకిచ్చే విరాళాలన్నీ సద్వినియోగమవుతున్నాయంటారా?

—స్వాహాకావనే నమ్మకంతోనే యిస్తున్నారు అందరూ! ఆతర్వాత ఆదేవుడే రక్షించాలి.

(iv) పద్మాలయా స్టూడియో ప్రారంభోత్సవానికి అక్కినేని హాజరు కాకపోవడానికి కారణం?

—ఊటీలో షూటింగ్‌లో వుండిపోయారు, అందుకే సందేశాన్ని పంపారు. పేకేటి శివరాం దాన్ని చదివారు.

హరిగోపాల్ నాయుడు		సంగం

(i) వరదబాధితుల నిధికి సినీ కళాకారులు ఎంత విరాళం ఇచ్చారు?

—సినీకళాకారులనుంచి, ఇతరులనుంచీ మొత్తం రెండున్నరకోట్లు వచ్చిందని చెప్పారు.

(ii) సిసిమర్ తారలు హిందీ రంగానికి వలసపోవడానికి కారణం కిరాయేనా?

—కిరాయి-కీర్తి

లలితా రాణి		నెల్లూరు

(i) అక్కినేని, కృష్ణలతో నెంబర్ వన్ హీరో ఎవరు?

—నటనకు అక్కినేని. ప్రస్తుతం నెంబర్ వన్ అంటే చిత్రాలసంఖ్యగా చూస్తే చిరంజీవికే ఎక్కువున్నాయి. మార్కెట్ కూడా చిరంజీవిదే.

(ii) ఎన్.టి.ఆర్‌కు జయప్రదకు 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' ... నిర్మించేటప్పుడు మనస్పర్థలొచ్చాయని అప్పట్లో అన్నారు. కారణమేమిటి?

—కారణాలు ఎన్నిసార్లు అడిగినా చెప్పరు!

ఎం. సురేష్‌బాబు
పద నాభునిసతం

సుమలత అడ్రసు?

—72, ఎల్‌ఐసెమ్మ, మద్రాసు-4.

ఆర్. డి. డేవిడ్సన్		కావలి

అందం లేనివారు హీరోలుగా రాణించలేరా?

—ఈనాడు అలాంటివారు చాలా మంది ఉన్నారు.

డి. నారాయణరావు		ఇస్కపల్లె

కృష్ణంరాజు చిరునామా తెల్పగలరా?


—గిరిపురం, మద్రాసు- 17.

జ్యోతి		నెల్లూరు

సుమన్, భానుచందర్ అడ్రసులు చెప్తారా?

—సుమన్, 23 మోడల్‌హౌస్‌రోడ్, మందవెల్లి, మద్రాసు- 28.

భానుచందర్, వాకర్‌టౌన్ రోడ్, మద్రాసు- 17



యాలము నోటీసు

నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో

గూడూరు సబ్‌కోర్టు ఐ.పి. 7/80

యనమల రామసుబ్బయ్య, తండ్రి రామిరెడ్డి, దాచూరు — ఇన్‌సాల్వెంటు

పైనెంబరున ఇన్‌సాల్వెంటు తాలూకు స్థిరాస్తి 4-1-84 తేది పగలు 2 గంటలకు దాచూరు గ్రామంలో నాపేర బహిరంగముగా యాలము వేయబడును. పాట షరతులు ఆస్తిపాటు వగైరాలు ఈ ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును.

—వి. అంకిరెడ్డి
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు

నెల్లూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

E. P. 51/82

O. S. 110/79

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, నెల్లూరు — పిటిషనరు/డిక్రీహోల్డరు

1, పచ్చవ బ్రహ్మనాయుడు. 2) పచ్చవ వెంగయ్య — రెస్పాండెంట్లు J.D R.

వేలం ప్రకటన

ఇందు క్రిందన మోపు బడిన షెడ్యూలు దాఖలా రెస్పాండెంట్లు తాలూకు స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 29-12-83 తేది పగలు 10 గం. మొదలు సా. 5 గం. లోగా బహిరంగముగా వేలము వేయబడును. పాట పెద్దవలచినవారు పాట పెద్దకొని వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: నెల్లూరు డి. రి. నెల్లూరు సబ్ రి., నెల్లూరు టౌను స్టోన్‌హౌస్ పేట, లక్ష్మీపురం మునిసిపల్ వార్డు నెం. 3 డోర్ నెం. 824 గం 44 1/2 అంకణములు ఖాళీస్థలములో 20 అంకణములు మిద్దెయిల్లునూ, 24 1 2 అంకణములు ఖాళీ స్థలమునకు ఎంటికి హద్దులు. తూ) గుడుపాటి రామకృష్ణారెడ్డి ప్రహరీ గోడ, ద) రోడ్డు, ప) శేషురెడ్డి ప్రహరీగోడ, ఉ) షెడ్యూలు తాలూకు ఇంటి గోడ, మొత్తం ఖాళీస్థలము 44 1 2 అంకణములు మొత్తం కట్టుబడి 20 అంకణములు.

డిక్రీహోల్డరు విలువ రు. 40,000-00
అమీను విలువ రు. 35,000-00

షరా: ఆస్తిమీద ఎలాంటి బాకీలుగాని, పరాధీనములు గాని లేవు.

—ఎం. గోపాలాచారి
పిటిషనరు డి. హో. తరపున అడ్వొకేటు, నెల్లూరు

స్టుడియో నిర్ణయం (మొదటిపేజి తరువాత)

పెద్దగా శక్తికాని ఈ వర్గవర్గ ప్రజాభిప్రాయాన్ని గౌరవించిన కీర్తి మాత్రమే ఆయనకు దక్కిందని రాజకీయ వర్గాల వారు అంటున్నారు. అయితే నవ్య ముఖ్యమంత్రి ఈ నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నట్లు అనేప్రశ్న తలెత్తుతున్నది.

అసలు రహస్యం!

రామకృష్ణా స్టూడియోస్‌ను జంట సినిమాల్లగా మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవడం లోని బ్రహ్మరహస్యం ఏమిటయ్యా అంటే, ఎన్. టి. ఆర్. గారు తిరిగి తెరకెక్కాలనుకోవడమేనని కొందరంటున్నారు. చిత్రనిర్మాణం ముమ్మరంగా సాగించాలి; తాను నటన దర్శకత్వం వగైరాలు తిరిగి చేపట్టాలని ఎన్. టి ఆర్ నిర్ణయించుకొన్నారట. శ్రీనాథకవి సార్వభౌముని కథ చిత్రాలు: శ్రీనాథుడుగా నటిస్తారట. సినారె రచన. పెండ్యాల సంగీతమూనట.

'చండశాసను'ణ్ణి తమిళంలో, హిందీలో పునర్నిర్మించే యోచన కూడాఉందట అదీఅసలురహస్యం.

అయితే ఉపఎన్నికలవల్ల కలిగిన అపఖ్యాతిని పోగొట్టుకొని ప్రజాస్వామ్యబద్ధంగా తాను పాలన చేయగలనని ప్రజలకు చెప్పడానికి ముఖ్యమంత్రి ఈ చర్య తీసుకున్నట్లు విశదం అవుతున్నప్పటికి విశ్వసనీయ వర్గాలవారి కథనం ప్రకారం వివాదాస్పదంగా మారిన రామకృష్ణ స్టూడియో విషయంలో మాత్రం అతి మతాన్ని ఉపసంహరించుకుని డాక్టర్ వెంకటేశ్వరరావును మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తున్నది. అల్లుడిని చేర్చుకోడానికి ముఖ్యమంత్రి స్టూడియో నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారని, అల్లుడిని మంత్రివర్గంలో చేర్చుకుంటే బంధుప్రీతి చూపెట్టారని విమర్శవస్తే దానిని తప్పించుకొనేందుకు, స్టూడియో విషయంలో చేసిన నిర్ణయాన్ని ఆయుధంగా వాడుకుంటారని ఆ వర్గాలవారు అంటున్నారు. అందువల్ల అల్లుడిని చేర్చుకొనకుండా మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడే ముఖ్యమంత్రిలో వచ్చిన మార్పు నిజమైనదని భావించవచ్చు.

తెలుగు గంగ
(మొదటిపేజీ తరువాత)

వస్తారు. ఈ పథకంవల్ల కృష్ణాడెల్టా ఆయకట్టు దెబ్బతినిపోతుందని, దానినరికట్టేందుకు నాగార్జునసాగర్ దిగువన పులిచింతల ప్రాజెక్టునిర్మించాలని వారుకోరారు. తెలుగుగంగపథకంవల్ల కేవలం నెల్లూరు జిల్లాకు మాత్రమే ప్రయోజనం కలిగే విధంగా పథకాన్ని రూపొందించారని రాయలసీమకు సంబంధించిన అన్ని పార్టీల నాయకులు ఇప్పుడుప్రకటించారు కడపజిల్లాలోని బ్రహ్మంగారిమఠం వద్ద రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టకుండానే కృష్ణాజలాలను నేరుగా సోమశిల రిజర్వాయర్ వరకు తీసుకొనివెళ్లే అవకాశాలు ఉన్నాయని ప్రొద్దుటూరుకుచెందిన తెలుగుదేశం శాసనసభ్యుడు, తెలుగుగంగబోర్డు సభ్యుడు అయిన డాక్టర్ ఎం.వి. రమణారెడ్డి గతవారం అనంతపురంలో జరిగిన ఒక సమావేశంలో ప్రకటించారు. అందువల్ల ఈ ప్రాజెక్టు నెల్లూరుజిల్లాకే తప్ప రాయలసీమకు ప్రయోజనం చేకూర్చదని గోష్ఠిలో పాల్గొన్న పలువురు ఇతరపార్టీల నాయకులు కూడా అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది.

తాజాగా ఈ అనుమానాలు తలెత్తడానికి అసలు కారణముందని కూడా తెలుస్తున్నది. తెలుగుగంగపథకం కింద సోమశిలనుంచి కండలేరుకు ఉద్దేశించిన కాల్వ చివరి ప్రాంతాల్లో ప్రస్తుతం పనులు చేపట్టనందువల్ల రాయలసీమ నాయకుల్లో ఆందోళన బయలుదేరింది. రాయలసీమ ప్రజలకు కృష్ణాజలాలవిషయంలో అన్యాయం జరగదని నవంబర్ 28 తేదీ తెలుగుగంగబోర్డు సమావేశానంతరం ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు హైదరాబాద్‌లో ప్రకటించారు. రాయలసీమ ప్రజలకు ఏ విధంగా అన్యాయం జరగదో తెలిపేందుకు అంకెలతోసహా అధికారులు వివరాలను ప్రకటించారు. అయితే తెలుగుగంగ బోర్డుసమావేశంలో చర్చకురాని విషయాలను అంగీకారం కుదరని అంశాలపై అధికారులు పత్రికలవారికి తప్పుడు సమాచారం ఇచ్చారని శ్రీ రమణారెడ్డి వెంటనే ప్రకటించారు. రాయలసీమ ప్రయోజనాలకు గండికొట్టి చాకచక్యంగా కృష్ణాజలాలను నెల్లూరుకు తరలించడమే పథకం ఆశయమని ఆ ప్రాంతం నాయకులు అనుమానపడుతున్నారు. ఇప్పుడు సాగులోనికి తెచ్చిన భూమికి అదనంగా లక్ష పదివేల హెక్టార్లను నెల్లూరు జిల్లాలో సాగులోనికి తీసుకొనివచ్చేందుకు ప్రభుత్వం ప్రకటిస్తున్న మాదిరిగా పెన్నానదిలో మిగులు నీరు ఉండదని ఇటు రాయలసీమ, అటు తెలంగాణా నాయకులు వాదిస్తున్నారు. ఈ అనుమానాలు రావడానికి ఇరిగేషన్ మంత్రి శ్రీనివాసులురెడ్డి నెల్లూరుజిల్లాకు చెందినవారు కావడంకూడా ఒక కారణం కావచ్చు. కాని అనుమానాలను దూరం చేయడానికి ఆయన చొరవ తీసుకోవడం లేదని ఆయన వైఖరివల్ల అనుమానాలు దూరంకావడానికిబదులు మరింతగా పెరిగిపోతున్నాయని రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ప్రతిపక్షం సహకారం తీసుకొని ఈ అనుమానాలను దూరంచేయడానికి ప్రభుత్వపరంగా, ఆయనగాని ముఖ్యమంత్రిగాని చొరవ చూపించడంలేదు. కారణం తెలుగుగంగ పథకంవల్ల లభించే కీర్తికండూతిని తమ పార్టీకిమాత్రమే దక్కించుకోవాలని వారు భావించడమేనని ప్రతిపక్ష నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వవైఖరివల్ల నెల్లూరుజిల్లాకు లాభంజరిగేమాట అటుంచి అసలు ప్రయోజనాలకే భంగం కలిగే ప్రమాదం కనిపిస్తున్నది.



LEARN
BASIC / COBAL
LANGUAGES
INCLUDING PRACTICALS ON
COMPUTER

ADMISSIONS PURELY ON
MERIT IN ELIGIBILITY TEST

For more details Contact or Apply to:
DIRECTOR
SIMCO
Simhapuri STUDY CIRCLE 16/2038 Near Vijaya mahal NELLORE 524001

సేల్స్ గరల్స్ కావలెను

స్త్రీలకు సంబంధించిన మాయొక్క ప్రొడక్ట్స్ ప్రతి ఇంటికివెళ్ళి ప్రచారముచేయుటకు సేల్స్‌గరల్స్ కావలెను.

వివరములకు :

బాక్సు నెం. 269

జమీన్ రైతు – నెల్లూరు

కృతజ్ఞతాభి వందనములు

నర్తకి 70mm A/C లో

★ శక్తి చిత్రం ★

నేటికి 100 రోజులు పూర్తి చేసుకొని రేపే శతదినోత్సవ వేడుకలు జరుపుకొంటున్న సందర్భముగా ఈ విజయానికి కారకులైన కళాకారులకు, సాంకేతిక నిపుణులకు మరియు సింహపురి ప్రేక్షకమహాశయులకు మా కృతజ్ఞతాభివందనములు.

శాంతి పిక్చర్సు ✱ నర్తకి 70 mm A/C

నెల్లూరు. నెల్లూరు.

Edited, Printed & Published by N. SreeRamamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)